File Copy
Dept. of Information and
Public Relations, Hyd. A.P.

స్థాపితము 1926 రిజిష్టర్ నెం 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి 16 సంచిక 230 * హైద్రాబాదు 2—9—1963 సోమవారం 4 పేజీలు 7 నయాపైసలు

101889

ఇండియా, పాకిస్తాన్ల క్రొత్త వాణిజ్య ఒప్పందం

కరాచీ, సెప్టెంబరు 1

ఇండియా, పాకిస్తానులు నేడు క్రొత్త వాణిజ్య ఒప్పందంపై సంతకాలు చేసుకున్నవి. 1960లో ఢిల్లీలో సంతకాలు చేయబడిన పాత ఒప్పందం ఆగస్టు 20 వ తేదీతో పూర్తి అయింది.

ఏడుగురు సభ్యుల భారత ప్రతినిధివర్గ నాయకుడు ఎస్. జోత్రా, పాకిస్తాన్ వాణిజ్య మంత్రాంగం జాయింట్ సెక్రెటరీ ఇ. ఎ. వాయక్ ఈ ఒప్పందంపై తమ ప్రభుత్వాల పక్షాన సంతకాలు చేశారు.

6 వేల మందికి నిరాశ్రయం

బియోనస్ ఏరీస్, సెప్టెం. 1

బియోనస్ ఏరీస్ ప్రాంతంలో మహోగ్రతరంగా ఉప్పొంగుతున్న నదులు ప్రమాద స్థాయిని దాటి పెయ్యి ఇళ్ళకు పైగా జలప్రళయంలో ముంచిన ఫలితంగా ఆరు వేల మంది నిన్న నిరాశ్రయులైనారు.

గత 48 గంటలు ధారాపాతంగా వర్షం కురిసింది.

వెనుకబడిన తరగతులవారికి ఆర్థిక మంత్రి సలహా

కేంద్రమంత్రులకు తాత్కాలికంగా అప్పగించిన శాఖలు

ఆర్థిక రక్షణ సమన్వయ మంత్రాంగం రద్దు; రాష్ట్రపతి ఉత్తర్వులోని అంశాలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 1

వ్యవసాయోత్పత్తికి సంబంధించి ఎక్కువ పర్యవేక్షణ అధికారాన్నిస్తూ కేంద్ర వ్యవసాయ ఆహార మంత్రాంగం పునర్నిర్మింపబడినటుల నేటి రాష్ట్రపతి ఉత్తర్వులో వెల్లడి అయినది.

కేంద్ర రవాణా కమ్యూనికేషన్స్ మంత్రాంగం గూడా పునర్-నిర్మింపబడిన ఆర్థిక రక్షణ సమన్వయ శాఖ రద్దు చేయడమైనది. సరఫరా సాంకేతిక శాఖ అభివృద్ధి శాఖలు ప్రత్యేక శాఖలుగా చేయబడినవి.

శ్రీయుతులు జగజీవనరామ్, డా॥ గోపాలరెడ్డి డా॥ కె.ఎల్. శ్రీమాలి రాజీనామాలు ఆగస్టు 31 నుండి అమల్లోనికి వచ్చినవి.

పార్లమెంటు సమావేశం ఈ నెల 20 వ తేదీలో వాయిదా పడుతుంది. కావున కేంద్రంలో అప్పటి వరకు కొత్త నియామకాలు వెల్లడికావచ్చు.

కేంద్రమంత్రులు నిర్వహింపవలసిన శాఖల గూర్చి రాష్ట్రపతిభవనం నుండి వెలువడిన ఉత్తర్వు ఈ విధముగా పేర్కొంటున్నది:-

ప్రధాని సలహాపై రాష్ట్రపతి మంత్రులు చూడవలసినశాఖల దిగువ విధముగా అలాట్ చేశారు;-

1. సర్దార్ స్వర్ణసింగ్ ఆహార వ్యవసాయ మంత్రాంగంతోపాటు తాత్కాలికముగా రైల్వే మంత్రాంగాన్ని గూడా చూస్తారు.

2. గుల్జారీలాల్ నందా హోంవ్యవహారాలతో పాటు తాత్కాలికముగా కార్మిక ఉద్యోగకల్పనమంత్రాంగాన్ని మరియు ప్లానింగ్ మంత్రాంగాన్ని నిర్వహిస్తారు.

3. అశోక్‌కుమార్ సేన్ న్యాయ మంత్రాంగంతో పాటు అదనముగా పోస్టుఅండ్ టెలిగ్రాఫ్ మంత్రాంగాన్ని తాత్కాలికముగా నిర్వహిస్తారు.

4. హుమాయూన్ కబీర్ సాంస్కృతిక వ్యవహారాలు శాస్త్రీయపరిశోధనల మంత్రాంగం కాక అదనముగా విద్యా మంత్రాంగాన్ని తాత్కాలికముగా నిర్వహిస్తారు.

(5) సత్యనారాయణసిన్హా పార్లమెంటరీ వ్యవహారాలు కాక అదనంగా సమాచార ప్రసార్ కాస్టింగ్ శాఖల తాత్కాలికంగా నిర్వహిస్తారు.

[6] రాజ్‌బహాదుర్ తాత్కాలికంగా రవాణా మంత్రాంగాన్ని చూస్తారు.

(7) లాల్ సుఖలాల్ హతీ తాత్కాలికంగా సరఫరాశాఖ, సాంకేతిక అభివృద్ధిశాఖల నిర్వహిస్తారు.

ప్రధాని సలహాపై రాష్ట్రపతిఆహార వ్యవసాయ మంత్రి ఈ దిగువ శాఖల సాముదాయకంగా తన పర్యవేక్షణలో ఉంచుకొనాని ఆదేశించినటుల ఈ ప్రకటనలో కలదు:-

(1) వ్యవసాయ మరియు గ్రామీణ ప్రాంతాలలోని సహకార సంస్థలకు సంబంధినంతవరకు సమాజాభివృద్ధి సహకార మంత్రాంగం [2] వ్యవసాయ ఇరిగేషన్‌కు సంబంధించినంతవరకు ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి మంత్రాంగం.

బాల నేరస్తుల సంఖ్య పెరుగుదల

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 1

బాల నేరస్తుల సంఖ్య భారత దేశములో పెరిగిపోతున్నదని నేరస్తుల సంస్కరణ సర్దీసుల కేంద్ర బ్యూరో డైరెక్టర్ డి. ఎస్. రేతెలిపారు. కుటుంబపై అదుపు యాజమాన్యము సాధారణంగా ఈ రోజుల్లో తగ్గుతున్నదని అదివల్ల బాల నేరముల సంఖ్య పెరుగుతున్నదనివీరన్నారు 1961లో 7 నుండి 21 మధ్య సంవత్సరాల వయస్సు గలవారు 58 76 మంది నేరాలు చేశారు. ఈ నేరాలు 16 నుండి 20 సంవత్సరాల లోపువారిలో ఎక్కువగా కన్పించినవి.

రష్యా - పాక్ బార్టర్ ఒప్పందం

కరాచి, సెప్టెంబరు 1

కోటి రూపాయల విలువ చేసే వ్యాపారము నిమిత్తము రష్యా-పాకిస్తాన్‌ల మధ్య నిన్న బార్టరు ఒప్పందం మీద సంతకాలు జరిగాయి.

ఈ ఒప్పందము ప్రకారము రష్యా 50 లక్షల రూపాయల విలువగల రైల్వే స్లీపర్లను పాకిస్తాన్‌కు సప్లయి చేస్తే పాకిస్తాన్ అంత విలువగల జనపనార రష్యాకు పంపిస్తుంది.

సింగ్రావులి బొగ్గు గనులు

న్యూఢిల్లీ, సెప్టెం 1

మధ్యప్రదేశ్‌లోని సింగ్రావులిబొగ్గు గని ప్రాంతంలో ప్రపంచంలోకెల్లా అతిమందమైన బొగ్గుపొరలు కాన్పించాయి.

మంచూరియా బొగ్గు గనులలో 131.56 మీటర్ల మందపు బొగ్గుపొరలున్నాయి.

నగరంలో నకిలీ 'డాక్టర్' అరెస్టు

హైద్రాబాదు, సెప్టెంబరు 1

మెడలో స్టెతస్కోప్ వేసుకొని, "డాక్టరుగా" కనిపించిన చంద్రమోహన్ అను ఒక ప్రబుద్ధుడిని అనుమానంపై సెంట్రల్ క్రైమ్‌స్టేషన్ వారు గత గురువారంనాడు అరెస్టు చేశారు. దర్యాప్తు జరిపిన సందర్భంలో అతనివద్దనుండి ఒక రేడియో, విలువైన పెక్కు పుస్తకాలు స్వాధీనపరచుకొన్నారు. చంద్రమోహన్‌ను నగర మెజిస్ట్రేట్ ముందు ఉంచారు. ఆ యువకుడిని పోలీసు కస్టడీలోనికి రిమాండ్ చేశారు. మెజిస్ట్రేట్ అసిస్టెంటు కమీషనర్ (నేరాలు) శ్రీ ఆర్. వి. సుబ్బారావు పర్యవేక్షణన ఇన్‌స్పెక్టర్ కృష్ణంరాజు, సబ్ ఇన్‌స్పెక్టర్లు లక్ష్మారెడ్డి, ఎమ్. ఏ. సుభాన్‌లు ఇంకా దర్యాప్తు జరుపుతున్నారు.

కులప్రాతిపదికపై ఆందోళనలు కూడవు

ఉద్యోగాలలో ప్రమోషన్ల విషయమై కేంద్రం నిర్ణయాన్ని అంగీకరించాలి

హైద్రాబాద్, సెప్టెంబరు 1

వెనుకబడిన తరగతులకు ప్రభుత్వోద్యోగాలలో ప్రమోషనులు ఇవ్వడానికయి 1961 మే నెలలో చేసిన ఉత్తర్వుద్వారా ఇచ్చిన రిజర్వేషన్‌ను పునరుద్ధరించాలని ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల ఆర్థిక సంక్షేమ సంఘం ఏర్పాటుచేసిన "విద్య మరియు ఉద్యోగ విషయాల" సదస్సు నేడు ప్రభుత్వాన్ని అభ్యర్థించినది.

మే 1961 జి.ఓ. చెల్లకుండా ఈ మధ్యప్రభుత్వం చేసిన ఉత్తర్వు వెనుకబడిన తరగతులకు తీవ్రమైన ఆఘాతాన్ని కలిగించినదని ఈ సదస్సులో ఆమోదింపబడిన తీర్మానములో పేర్కొనబడినది. ఈ సదస్సుకు అధ్యక్షత వహించిన పరిశ్రమల మంత్రి డాక్టరు ఎమ్. ఎస్. లక్ష్మీనరసయ్య ప్రభుత్వం వెనుకబడిన తరగతుల ప్రతినిధులు కలసి ఈ అంశాన్ని చర్చించి సరయిన అవగాహనకు రావాలని అన్నారు.

సాంకేతికతదితర విద్యా సంస్థలలో వెనుకబడిన తరగతులకై చేయవలసిన రిజర్వేషన్‌లు సరిగా అమలు జరగడం లేదనిగూడా ఈ సదస్సు పేర్కొన్నది. మెరిట్‌పై తీసుకొనదగు వెనుకబడిన తరగతుల విద్యార్థుల రిజర్వేషన్ కోటాలో చేర్చరాదనికోరినది. రాష్ట్ర ఆర్థిక మంత్రి కె. బ్రహ్మానందరెడ్డి ఈ సదస్సును ప్రారంభిస్తూ వెనుకబడిన తరగతుల సమస్యలు ఆర్థికమైనవని వీనిలో రాజకీయాల జొన్నరాదని వర్ణ లేక కుల విద్వేషాల సృష్టించడం వల్ల వీరి సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. తమ సమస్యల పరిష్కారానికి ఆందోళనాత్మక ధోరణి కాక నిర్మాణాత్మక విధానాన్ని అనుసరించాలని కోరారు.

ప్రమోషన్లలో వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్ గూర్చి భిన్నాభిప్రాయాలున్నయని, కొందరు ఇవి అవసరమంటే మరికొందరు యీ పద్ధతివల్ల ఉద్యోగులలో అసంతృప్తి ప్రబలుతుందని అంటున్నారని ఆర్థిక మంత్రి తెలిపారు. ఈ విషయమయికే ద్రప్రభుత్వ నిర్ణయాన్ని అంగీకరించాలన్నారు. వెనుకబడిన తరగతుల పరిస్థితుల అభివృద్ధికి కుల ప్రాతిపదిక కూడదని వీరు సలహా ఇచ్చారు.

పరిశ్రమల మంత్రి డాక్టర్ లక్ష్మీనరసయ్య ప్రమోషన్‌లలో రిజర్వేషన్ వ్యవహారాన్ని గూర్చి కేంద్రప్రభుత్వంతో రాష్ట్ర ప్రభుత్వం సంప్రదిస్తున్నదని, ఈ విషయమై తుది నిర్ణయం ఏమీ జరుగలేదన్నారు.

సహకార వ్యవసాయ సంఘాలు సాధిస్తున్న ప్రగతి

ఉత్సాహ పూరితంగా ఉద్యమం ముందుకు సాగుతున్న వైనం

న్యూఢిల్లీ, సెప్టెం 1

నమూనా ప్రాంతాల్లో 994, ఇతర త్రా 944 సహకార సంఘాలు ఇంతవరకు యేర్పాటు చేయబడినాయని కేంద్రసమాజ వికాస మంత్రిత్వశాఖకు అందిన తాజా సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది.

నమూనా ప్రాంతాల్లోని సంఘాలు సుమారు 108,096 యకరాలభూమిని సహకార వ్యవసాయం కిందకు తెచ్చాయి. ఈ సంఘాల సభ్యత్వం సుమారు 20,000 దాకా వుంది. నమూనాప్రాంతాలుకాకుండా యితరత్రావున్న సంఘాల సభ్యత్వం 19,462 వుంది. ఈ సంఘాలు 121,533యకరాలభూమిని సహకార వ్యవసాయం కిందకు తీసుకువచ్చాయి.

నమూనా ప్రాంతాల్లోని సంఘాలు 994లోను 461 సంఘాలు 1961-62 లో యేర్పాటు చేయబడినాయి. ఇతర ప్రాంతాల్లోని 944సంఘాల్లోను 444 సంఘాలు 1961-62 లోను, 500 సంఘాలు 1962-63 లోను స్థాపించబడినాయి.

రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాల్లు అన్నింటిలోను ఈ నమూనా సంఘాలు. యితర సంఘాల్లు యేర్పాటు చేయబడినాయి.

1962-63 సంవత్సరంలో ముఖ్యంగా గుజరాత్, జమ్ము-కాశ్మీర్, మదరాసు, మైసూరు, ఒరిస్సా, పంజాబ్, రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఈ సహకార వ్యవసాయ ఉద్యమం ఉత్సాహంతో అమలు పరచబడిందని అంకెలను పరిశీలిస్తే తెలుస్తుంది. 1961-62తో పోలిస్తే ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, కేరళ, బీహారు రాష్ట్రాల్లో ఈ సహకార సంఘాలు సహకార వ్యవసాయంకి దకు తెచ్చినభూమి 1962-63లో తక్కువ.

అస్సాంలో నమూనా ప్రాంతాల్లో 8సంఘాలుమాత్రమే వున్నాయి. వీటిలో 3సంఘాల్లు 1962-63లో యేర్పాటుచేయబడినాయి. ఇవి 503 యకరాలభూమిని సహకార వ్యవసాయం కిందకు తీసుకొచ్చాయి. 1962-63లో పశ్చిమబెంగాల్ లో 38సంఘాల్లు స్థాపించబడినప్పటికీ అవి 700 యకరాల భూమిని మాత్రమే సహకార వ్యవసాయంకిందకు తీసుకు రాగలిగాయి.

నమూనా ప్రాంతాల్లుకాక యితర ప్రాంతాల్లో 1961-62 తో పోలిస్తే, 1962-63 లో ఎక్కువ సంఘాల్లు యేర్పాటు చేయబడినాయి. 1962-63లో 500సంఘాల్లు యేర్పాటు చేయబడగా 1961-62 లో 444 సంఘాల్లు మాత్రమే స్థాపించబడినాయి.

1962-63 లో మహారాష్ట్రలో నమూనాప్రాంతాల్లోగాకయితరత్రా 93, పంజాబ్‌లో 78 కేరళలో 65, ఉత్తరప్రదేశ్‌లో 57, మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లో ఒక్కొక్కదానిలో 42, మైసూరులో 27 సహకార సంఘాల్లు యేర్పాటు చేయబడినాయి. ఆంధ్రప్రదేశ్ 24 సంఘాలనుమాత్రం, బీహారు 15, గుజరాత్ 14, అస్సాం, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లు ఒక్కొక్కటి 10, ఒరిస్సా 9, మదరాసు 5, సంఘాలను యేర్పాటు చేశాయి.

భారతదేశానికి విదేశ యాత్రికుల రాక

1962 లో 3.9 శాతం తగ్గుదల

న్యూఢిల్లీ, సెప్టెం 1

1962 లో భారత దేశానికి విదేశీయాత్రికుల రాక 3.9 శాతం తగ్గింది. ఈ యాత్రికుల తగ్గుదలకు కారణం పూర్తిగా మన దేశంలో ఏర్పడిన ఆత్యయిత పరిస్థితి కాదు.

ఈ తగ్గుదల యూరోపునుండి వచ్చే యాత్రికులలో 38 శాతం, ఆఫ్రికా యాత్రికులలో 19 శాతం, తూర్పు ఆసియా దేశాల నుండి వచ్చేయాత్రికులలో 22 శాతం కాన్పిస్తున్నది.

శ్రీమతి విజయలక్ష్మి పండిట్

న్యూఢిల్లీ, సెప్టెంబరు 1

ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశానికి భారత ప్రతినిధి వర్గ నాయకురాలుగా వెళ్ళుతున్న మహారాష్ట్ర గవర్నర్ శ్రీమతి విజయలక్ష్మీపండిట్ ఘానా, నైజీరియాలకు కూడా వెళ్ళుతుంది. ఆమె సెప్టెంబరు 4వ ఘానా రాజధాని అక్రా చేరి అక్కడ 7వ తేదీ వరకు ఉంటారు. తర్వాత నైజీరియా రాజధాని లాగోస్‌లో 9వ తేదీ వరకూ గడుపుతారు. శ్రీమతి విజయలక్ష్మి పండిట్ 11వ తేదీన లండన్ చేరుకొని మర్నాడే న్యూయార్క్‌కు రైలు దేరుతారు. .....

(గోలకొండ పత్రిక విలేఖరి)

కామారెడ్డి, సెప్టెంబరు 1

ఆరుకొండ గ్రామంలో కిష్టయ్య అను 30 ఏళ్ళ వ్యక్తి శవం బావిలో దొరికినది. శవాన్ని పోస్టు మార్టం చేశారు. పోలీసులు దర్యాప్తు సాగిస్తున్నారు.

లికు నూరు అను గ్రామంలో కూడా ఈ వారం ఒక గార్డెన్ వద్ద ఒక శవం దొరికినది. శవ పరీక్ష కోసం కామారెడ్డి ఆసుపత్రికి పంపించారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

అక్టోబర్, మార్చి దిగుమతివిధానం

న్యూఢిల్లీ, సెప్టెం 1

అక్టోబర్, మార్చి లైసెన్సింగ్ కాలంలో పరిశ్రమల ముడి సామగ్రి యంత్రపు విడిభాగాల దిగుమతి కొంత సడలించే అవకాశం ఉన్నదని అంతర్జాతీయ వాణిజ్యమంత్రి మనూభాయిషా నేడు తెలిపారు.

ఎగుమతి-దిగుమతి సలహా సమితి సమష్టి సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ షా పై సామాగ్రి విషయమై దిగుమతి నిబంధనల కొద్దిగా సడలించే అవకాశం కాన్పిస్తున్నదని, మన దేశం నుండి ఎగుమతుల పెంచే అవకాశాలతోపాటు మిత్ర రాజ్యాలనుండి లభించుచున్న పరపతి పెరుగుతుండటంవల్ల, ఇట్టి సడలింపునకు అవకాశం ఏర్పడగలదన్నారు. ఈ ముడి సామాగ్రి, యంత్రపు విడిభాగాలయినా ప్రధాన పరిశ్రమలకు సంబంధించి మరియు మనదేశం నుండి ఎక్కువగా ఎగుమతిచేసే పరిశ్రమలకు సంబంధించే ఉంటాయన్నారు మంత్రి. చిన్నతరహా పరిశ్రమల అవసరాల ప్రభుత్వం సానుభూతితో పరిశీలించగలదని చెప్పారు.

ఎగుమతి-దిగుమతి సలహా సమితి సమావేశం రేపుగూడా కొనసాగుతుంది. మనదేశంలోని పరిశ్రమలు పూర్తి ఉత్పత్తి శక్తిని సాధించుకొనేందుకు వీలుగానే దిగుమతి విధానం ఉండగలదు.

బళ్ళారిలో తెలుగు ప్రజల ఇబ్బందులు

ఆంధ్ర, మైసూర్ ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి

బళ్ళారి, సెప్టెం 1

దక్షిణరాష్ట్రాల ప్రాంతీయ మండలిలో భాషా అల్పసంఖ్యాకుల ఇబ్బందుల తొలగించుటకు తీసుకున్న నిర్ణయాల అనుసరించి బళ్ళారిలోని తెలుగుప్రజల ఇబ్బందుల తొలగించుటకు ఆంధ్రప్రదేశ్ మైసూరు ప్రభుత్వాలు పూనుకొనవాలని రాష్ట్రేతర మహాసభ అధ్యక్షులు టి. నారాయణరెడ్డి, బి. సదానందమూర్తి ఒక సంయుక్త ప్రకటనలో తెలుపుతున్నారు.

బళ్ళారి పాఠశాలలో తెలుగు టీచర్లు తగ్గించబడి తెలుగువారికి కన్నడము నిర్బంధము చేయబడినదని దుకాణాలు, వ్యాపారసంస్థలపై గల తెలుగుసైన్‌బోర్డులు తొలగించబడినవని బళ్ళారిలో 35 వేల తెలుగు ప్రజ, 20వేల కన్నడులున్నారని వీరి ప్రకటనలో కలదు.

ఈ ప్రాంతములోని తెలుగు ప్రజల విద్యాసాంస్కృతికఅభివృద్ధికి మైసూరు ప్రభుత్వం అడ్డంకిగా ఉన్నదని వీరు పేర్కొంటున్నారు.

అనంతపురంలో తమిళవిద్యార్థులకు తగు విద్యాసౌకర్యాలు కావాలన్నప్పుడు ఆంధ్ర, మద్రాసు ప్రభుత్వాలు ఆ వ్యవహారాన్ని సవ్యముగా పరిష్కరించుకొన్నాయి. ఇప్పుడు ఆ విధముగానే మైసూరు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు ముందుకు రావాలని వీరు కోరారు.

త్వరలో చైనాతో-పాక్ బార్టర్ ఒప్పందం

కరాచి, సెప్టెంబరు 1

పక్షం రోజులలో పాకిస్తాన్, చైనా బార్టర్ ఒప్పందం కుదుర్చుకోగలదని పాకిస్తాన్ వాణిజ్య మంత్రి శ్రీ వహీద్ ఉజ్జామన్ నిన్న ఇక్కడ తెలిపారు.

నిన్న కరాచీలో పాకిస్తాన్ రష్యా మధ్య బార్టరు ఒప్పందంపై సంతకాలు జరిగినాయనీ, కమ్యూనిస్టు కూటమికి చెందిన తూర్పు యూరోప్ దేశాలతో బార్టరు ఒప్పందాలు కుదుర్చుకోవడానికి కూడా తన దేశం సంప్రతింపులు జరుపుతున్నదని ఆయన పేర్కొన్నారు.

ఈ ఒప్పందాలన్నింటిలో ప్రధానముగా జనపనార ఎగుమతి ఉండగలదని ఆయన తెలిపారు.

రష్యాతో ఒప్పందం చేసుకోవడం వ్యాపార సంబంధాలను పునరుద్ధరించుకోవడమేనని ఆయన అన్నారు.

బిహార్ సర్వోదయ మండలి రద్దు

పాట్నా, సెప్టెం 1

శ్రీ జయప్రకాశ్ నారాయణ అధ్యక్షతన ఇక్కడ సమావేశమైన బిహారు సర్వోదయ మండలి ఆచార్యభావే సూచనను పురస్కరించుకొని ఈ మండలిని రద్దుచేయుటకు ఏకగ్రీవంగా నిర్ణయించినది. జిల్లా సర్వోదయ మండలులు మాత్రం కేంద్రసర్వోదయమండలితో నేరుగా సంబంధాల కలిగి ఉంటాయి.

నేపాల్ ఆత్యయిక స్థితిలో పత్రికలనుండి పూర్తిసహకారం

తాము ఆశిస్తున్నటుల కేంద్రహోంమంత్రిప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెం 1

దేశరక్షణకై జరుగుతున్న కృషికి ఆటంకం కల్గుగకుండా చూడటం ప్రభుత్వం మరియు పత్రికల బాధ్యత అని కేంద్రహోంమంత్రిగుల్జారీలాల్ నందా తెలిపారు.

కేంద్ర ఆత్యయిక పత్రికా సలహా కమిటీ మూడవ సమావేశంలో ప్రసంగిస్తూ ఆత్యయికస్థితి ప్రత్యేకమైనదని ఈస్థితిలో దేశానికి నష్టం కలిగించాలని ఎవరూ కోరరని కాని ఒకోకప్పుడు అనుకోకుండా నష్టకరమైన సంఘటనల్లు జరుగుతుంటాయని శ్రీ నందా అన్నారు.

సాధారణ పరిస్థితుల్లు మరియు ప్రత్యేక పరిస్థితి మధ్యగల వ్యత్యాసాన్ని గమనించాలి. దేశస్థిరత్వానికే ప్రమాద ఉన్న ఈరోజులలో సరిగా వ్యవహరించాలి అని కోరారు వీరు.

"దేశపరిస్థితుల్లు నిలకడగాఉండటం, ప్రజల నైతికస్థాయి దిగజారకుండా చేయడం అవసరం. అప్పుడే ప్రజాస్వామ్యం వర్ధిల్లడానికి తోడ్పడిన వారం కాగలం. మనదేశమందు ఎన్నో ప్రధాన సంఘటనల్లు జరుగుతున్నాయి. ఈసమయంలో పత్రికల నుండి పూర్తి సహకారాన్ని పొందగలననే ఆశిస్తున్నాను అని కేంద్ర హోం మంత్రి అన్నారు. పత్రికల్లు యదార్థాంశాల ప్రకటించాలని కోరారు.

తొల్లుతఅఖిలభారత వార్తాపత్రికా సంపాదకులసభ అధ్యక్షులు చలపతికాంత భట్టాచార్య కేంద్ర హోం మంత్రిని ఆహ్వానించారు. ....—

నేపాల్ బౌద్ధుల ఆందోళన

కాట్మండు, సెప్టెం 1

దక్షిణవియత్‌నామ్‌లో బౌద్ధమతస్తులపై తీవ్రహింసాకాండ సాగుతుండటాన్ని నేపాల్‌లోని బౌద్ధులుతమ అసమ్మతిని వ్యక్తం చేశారు.

అమ్మోర్లామాఅధ్యక్షతన గతరాత్రి 12 మంది సభ్యులతో ఒక కమిటీవేయబడింది. ఇది రేపు ఉదయం ప్రభుత్వం అనుసరిస్తున్న బౌద్ధవ్యతిరేక విధానం పట్ల అసమ్మతిని తెలుపుతూ ఒకసభను జరుపగలదు.

సెప్టెంబరు 5 నుండి "గ్రీన్‌లాండ్స్" ముందు సత్యాగ్రహం

ముఖ్యమంత్రి ఎం.ఎల్.ఎ.క్వార్టర్స్‌కు మారాలని

హైద్రాబాదు, సెప్టెం 1

సర్వోదయ నాయకుడు "గోరా", ముగ్గురు స్త్రీలతోసహా తొమ్మిదిమంది ముఖ్యమంత్రి అధికార నివాసగృహం "గ్రీన్‌లాండ్స్" ముందు ఈనెల 5వ తేదీనుండి ఎం.ఎల్.ఎ. క్వార్టర్సుకు ముఖ్యమంత్రి మారాలని కోరుతూ సత్యాగ్రహాన్ని చేస్తారు.

అధికారము ఆడంబరము సాధారణ మనుష్యులు మరియు ప్రభుత్వంలోని వారి ప్రతినిధులమధ్య పెద్ద అఖాతాన్ని సృష్టించాయని ఈ అఖాతాన్ని తొలగించడానికి తాము తమ సహచరులు ఆడంబరాల తగ్గించుమనికోరగలమని, ముఖ్యమంత్రి ఆంధ్రలో ప్రజల తొలి ప్రతినిధి కావున వారు గ్రీన్‌లాండ్స్‌నుండి ఎం.ఎల్.ఎ.క్వార్టర్సుకు మారిన మంచిఫలితాలు కలుగగలవని శ్రీ గోరా అన్నారు.

గోరా ముఖ్యమంత్రిని ఎం.ఎల్.ఎ క్వార్టర్సుకు మారుమని కోరుతూ ఒక లేఖ వ్రాశారు కూడా.

దీపక్: హైదరాబాద్ • అంజలి: సికింద్రాబాద్
మరియు ఆంధ్రాలోని ముఖ్య కేంద్రాలలో చూడండి!

చూశారా?

ప్రముఖ రచయిత గుల్షన్ నందా కలంనుండి వెలువడిన ఉత్తమ కథ!

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్
పునరన్న
నవయుగ
నిర్మాత: ఎవి.సుబ్బారావు దర్శకత్వం: కె.విశ్వనాథ్

నేడే చూడండి!

దీపక్ - హైదరాబాద్ అంజలి - సికింద్రాబాద్
ప్రతిరోజు 3 ఆటలు. 2-30, 6-00, 9-30.
శ్రీనివాస్ - వరంగల్. అశోక్ - నిజామాబాద్

పంచాయత్‌రాజ్ వైఫల్యం అనివార్యమా?

బలమైన ప్రజాసహకారానికి సోచ.కోసిగ్రామ సేవకులకడగండ్లు

గ్రామాలలో గ్రామసేవకులు నిత్య జీవితములో యెదుర్కొంటున్న సమస్యలు పట్టణ ప్రముఖులకు, అధికారులకు ప్రభుత్వపరిపాలనను తారుమారు చేసే శాసన సభ్యులకు, పార్లమెంటు సభ్యులకు గ్రామాలలో ఉండేచదువగల పెద్దలకు గ్రామసేవకుడు అనుభవించే అవస్థలను చక్కగా పరిశీలించగల పెద్దలకు ఇదొక విన్నపము.

ప్రభుత్వము దూరదృష్టితో గ్రామాలు బాగుపడుతాయని, గ్రామాభివృద్ధే దేశాభివృద్ధి అనిభావించి ప్రణాళికల అమలు పరుస్తున్నారు. ఈప్రణాళికలుసక్రమంగాకొనసాగించేబాధ్యులు గ్రామ సేవకులుఅనేదిసర్వులకువిదితమే. ప్రణాళికలలో కోట్ల రూపాయలు వసించిపోతున్నవి. అయిన గ్రామాలు అనుకున్న విధముగా అభివృద్ధికి రావడము లేదు. అని ప్రభుత్వము మళ్ళీ మళ్ళీ ఆలోచించుకుంటూ యధావిధిగా నడిపిస్తున్నది. ప్రణాళికల్లు ప్రజలపై ఆధారపడియున్నవి. ఆ ప్రజల్లో ఒక డుగాచేరి యీ గ్రామ సేవకుడు పద మూడు అంశాలను నెత్తిన పెట్టుకొని ప్రజల్లో ఒక్కొక్కటి వారి దృష్టికి తేవాలి, వారు నమ్మాలి, ఆ పద్ధతి అనుసరించాలి. (రెండు సంవరములు 18 అంశాలను విడివిడిగా ట్రైనింగ్ పొంది ఆరితేరి ఉత్తీర్ణుడైన ప్రజల్లో ఒకడు.)

ఇక బ్లాకుస్థాయిలో సమితి వెళ్ళి డెంట్లు చూపుచున్న నిరంకుశత్వం అనంతం. వారి పార్టీకి చెందిన సర్‌పంచులకు అనుకున్నది అవాలి. సబ్సిడీ రావులు, మురికి నీటి కాల్వలు, మంచి నీటిబావులు, రోడ్లు వారి అజ్ఞానుసారముగా పనిచేయించాలి. సబ్సిడీ బావులకు కావలసిన రిపోర్టులు అందజేయాలి. ప్రెసిడెంట్ భక్తులనుండే దరఖాస్తులు పెట్టించాలి. ఇతర బీదరైతులవి పెట్టించకూడదు. బీదలు అడిగితే యిప్పుడు సమయము దాటిపోయినది. వచ్చే సంవరము పెట్టుకొమ్మనిచెప్పాలి. ఒకవేళ బలవంతముగా ఆ రైతుద్వారా దరఖాస్తును పెట్టించినా, అన్ని రిపోర్టులు అందినా అది మంజూరి కాదు. దీని మూలముగా బీదప్రజలకు ఇంత దారుణంగా సహాయం జరుగుచున్నది.

ఒక గ్రామ సేవకుడు

హరిజనులకు, గిరిజనులకు కూడ యిదే కష్టిస్తుంది. ఇక గ్రామస్థాయిలో పై అంశములు ముఖ్యముగా సర్‌పంచు అకు వారి వారి బంధువులకు, వారి స్నేహితులకు అందునటుల వేరే వారికి తెల్వకుండా నడుచుకోవాలి. రెండవ వారు గ్రామాధికారులు పూర్వపు దొరలు, రావులు, రెడ్డీలు, దేశపాండ్యలువంటి ప్రభృతులకు పైఅంశాలు వర్తిస్తాయి. వారి ఆజ్ఞానుసారముగా మ. చ. తప్పకుండా నడుచుకోవాలి. కారవేది ఏమంటే బీదవాడని, వాడి అంతస్తులోనే వుంచాలి అంటారు. వాడికి నీవు ఇచ్చే ఉపదేశంవల్ల బాగు పడినా లేవు మన మాట వినడు. ఇది రాజకీయముమీకెందుకు? మీకుమేముండగా మీ ఉద్యోగము సజీవము. అది కాకుండా మీ బి.డి.ఓ.కి, ప్రెసిడెంటుకి మేము చెప్పుతాములే. ఇక ఈ గ్రామ సేవకుడు వారిచేతి కీలుబొమ్మ. ఇక బీదప్రజలు వారికి భయపడి చాటు మాటున వెళ్ళిపోవాలి. గ్రామసంఘం, గ్రామ సైతు సంఘం, బాల సంఘం యేదేని ఒకటి ఆ గ్రామములో స్థాపితమైన యెడల రెండురోజులకు దొరల ఆజ్ఞలు 24 గంటల్లో నలభై యెనిమిది సార్లు వచ్చును. వారి దర్శనమునకు పోయి వారి ఆజ్ఞలను శిరసావహించి యీసంఘాలకు స్వస్తిచెప్పాలి. నాల్గు రోజులలో సంఘము పటాపంచలై యధాస్థానమునకు చేరుతుంది. ఇక గ్రామసేవకుడు యిటు దొరలతోను, అటు ప్రజలతోను తికమకలు పడుతూ వుంటాడు. యెటువంటి అభివృద్ధిమాటను యెత్తకూడదు, ఎత్తిన శాయశక్తులా వారితోటలను పొలములను తెలిసి నంతవరకు వాటిని రక్షించుకుండాలి. వీరివల్లా, వీరిమాటలవల్లా సమితి ప్రెసిడెంటు కొద్దిగా నెమ్మదిస్తారు; కాని బి.డి.ఓ. అగ్రహము అధికము అవుతుంది. ప్రోగ్రెస్ రిపోర్టు పూర్‌గా ఉందని వారు కోపోద్రిక్తుడవుతాడు. జీతం అవుతాడు, సంజాయిషీ అడుగుతాడు. సరియైన సమాధానమివ్వాలి; లేకుంటే సస్పెండ్ ఆర్డర్ చేతికందుతుంది. ఇక ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్లు వ్రాసే రిమార్కులుబోలెడు. యీ విధంగా ఒక వైపు అధికారితో, మరోవైపు గ్రామప్రజలతో దెబ్బలు తినాలి గ్రామసేవకుడు.

ఇకతోటి ప్రభుత్వోద్యోగులుచూపే ఆదరణ అంతా ఇంతా కాదు. యావజ్జీవితములో మరిచిపోరాని ఆదరణ. ముఖ్యముగా రెవెన్యూకు సంబంధించిన అధికారులు "మీ డిపార్టుమెంటు వేరు మా డిపార్టుమెంటు వేరు" అని భావించుచూ "మీకు మాకు యెటువంటి సంబంధము లేదు" అని వాగుతారు. వారి ఉద్దేశ్యము యీ పంచాయతీ రాజ్యమువచ్చినప్పటినుంచి తమ అధికారాలు బ్లాకువారు స్వాధీనంచేసుకున్నారు. ఈ గ్రామసేవకుల మూలముగా గ్రామప్రజలు మాతో యెటువంటి సలహాలు అడుగరు. కనీసము దండాలైన పెట్టరు అనే భావనలో వుండి వారి కామ్‌దార్లను వారి అనుకూలముగా వుంచుకొని గ్రామ సేవకుడు యే మాట చెప్పిన మీరు విన కూడదు ఆజ్ఞాపించివుంచుకుంటారు. ఒకవేళ కామ్‌దార్ గ్రామసేవకుడి మాట విన్నాడన్న సగతి గ్రామాధికారులకు తెలిస్తే వాడి జీతమునున్నా.

పూర్వపు పెద్దకాపులు గ్రామాధికారుల అనుచరులు దీనివల్ల సగము గ్రామాధికారులది, సగముపంచాయతీ కమిటీది. సపాయి సిబ్బంది మొత్తము సర్‌పంచ్ ఇంటిపని, చాకిరి కారోబారి ఇంటి గుమస్తా. యీ గ్రామసేవకుడు వెళ్ళి అడిగిన యిప్పుడు మనిషి దొరుకడు మళ్ళీ యెప్పుడైన ఆ పనిచేసుకో అని ఆజ్ఞాపించును. యీగ్రామ సేవకుని మాట వినేనాథుడేడి? యిప్పుడు నూతనముగా రూపొందిన గ్రామీణస్వచ్ఛంద సేవాదళమును సక్రమంగా నడిపించాలి. పేరుకుమాత్రం దళపతియెన్నిక బ్లాకుస్థాయిలో ట్రైనింగ్ కానిగ్రామములో మాత్రం పనిచేసున్న. ఈ దళం హరిజనులకు, గిరిజనులకు కూడ యిదే కష్టిస్తుంది. ఇక గ్రామస్థాయిలో పై అంశములు ముఖ్యముగా సర్‌పంచు అకు వారి వారి బంధువులకు, వారి స్నేహితులకు అందునటుల వేరే వారికి తెల్వకుండా నడుచుకోవాలి. రెండవ వారు గ్రామాధికారులు పూర్వపు దొరలు, రావులు, రెడ్డీలు, దేశపాండ్యలువంటి ప్రభృతులకు పైఅంశాలు వర్తిస్తాయి. వారి ఆజ్ఞానుసారముగా మ. చ. తప్పకుండా నడుచుకోవాలి. కారవేది ఏమంటే బీదవాడని, వాడి అంతస్తులోనే వుంచాలి అంటారు. వాడికి నీవు ఇచ్చే ఉపదేశంవల్ల బాగు పడినా లేవు మన మాట వినడు. ఇది రాజకీయముమీకెందుకు? మీకుమేముండగా మీ ఉద్యోగము సజీవము. అది కాకుండా మీ బి.డి.ఓ.కి, ప్రెసిడెంటుకి మేము చెప్పుతాములే. ఇక ఈ గ్రామ సేవకుడు వారిచేతి కీలుబొమ్మ. ఇక బీదప్రజలు వారికి భయపడి చాటు మాటున వెళ్ళిపోవాలి. గ్రామసంఘం, గ్రామ సైతు సంఘం, బాల సంఘం యేదేని ఒకటి ఆ గ్రామములో స్థాపితమైన యెడల రెండురోజులకు దొరల ఆజ్ఞలు 24 గంటల్లో నలభై యెనిమిది సార్లు వచ్చును. వారి దర్శనమునకు పోయి వారి ఆజ్ఞలను శిరసావహించి యీసంఘాలకు స్వస్తిచెప్పాలి. నాల్గు రోజులలో సంఘము పటాపంచలై యధాస్థానమునకు చేరుతుంది. ఇక గ్రామసేవకుడు యిటు దొరలతోను, అటు ప్రజలతోను తికమకలు పడుతూ వుంటాడు. యెటువంటి అభివృద్ధిమాటను యెత్తకూడదు, ఎత్తిన శాయశక్తులా వారితోటలను పొలములను తెలిసి నంతవరకు వాటిని రక్షించుకుండాలి. వీరివల్లా, వీరిమాటలవల్లా సమితి ప్రెసిడెంటు కొద్దిగా నెమ్మదిస్తారు; కాని బి.డి.ఓ. అగ్రహము అధికము అవుతుంది. ప్రోగ్రెస్ రిపోర్టు పూర్‌గా ఉందని వారు కోపోద్రిక్తుడవుతాడు. జీతం అవుతాడు, సంజాయిషీ అడుగుతాడు. సరియైన సమాధానమివ్వాలి; లేకుంటే సస్పెండ్ ఆర్డర్ చేతికందుతుంది. ఇక ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్లు వ్రాసే రిమార్కులుబోలెడు. యీ విధంగా ఒక వైపు అధికారితో, మరోవైపు గ్రామప్రజలతో దెబ్బలు తినాలి గ్రామసేవకుడు.

ఇకతోటి ప్రభుత్వోద్యోగులుచూపే ఆదరణ అంతా ఇంతా కాదు. యావజ్జీవితములో మరిచిపోరాని ఆదరణ. ముఖ్యముగా రెవెన్యూకు సంబంధించిన అధికారులు "మీ డిపార్టుమెంటు వేరు మా డిపార్టుమెంటు వేరు" అని

గురజాడ ఆశయాల్ని ఆచరణలో పెట్టాలి

ఎర్నాకులం ఆంధ్రసంఘం ఆధ్వర్యాన జరిగిన శత వార్షికోత్సవంలో ప్రముఖుల జోహార్లు

ఎర్నాకులం, సెప్టెం 1

ఆంధ్రా అసోసియేషన్ ఎర్నాకులం [కేరళ] యాజమాన్యమున ఆగస్టు 26 నాడు దక్షిణభారత హిందీ ప్రచారసభ హాలులో శ్రీ గురజాడ అప్పారావు పంతులుగారి శతవార్షికోత్సవం జరిగినది. శ్రీ వేమూరి ఆంజనేయశర్మ సమావేశానికి అధ్యక్షత వహించారు. సుప్రసిద్ధ న్యాయవాది, మాజీమంత్రి అయిన శ్రీ వి. ఆర్. కృష్ణయ్యరు ముఖ్యఅతిథిగా దయచేశారు. అసోసియేషన్ కార్యదర్శి శ్రీ సి. వి. ఎస్. రావు అతిథులకు స్వాగతం తెలియజేశారు. ఈ సమావేశానికి ఎర్నాకులము పట్టణములోని తెనుగు వారే కాక మళయాళీయులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు. మహాకవి శ్రీ శంకరకురూప్ శ్రీ గురజాడ యెడల తమకుగౌరవాన్ని వెల్లడించారు-ప్రార్థనాగీతంతో ప్రారంభమయిన సమావేశములో శ్రీ ఆంజనేయశర్మ కేరళ మహాకవి శ్రీ శంకరకురూప్ ధన్యవాదములను తెలియజేస్తూ, ఆంధ్ర సాహిత్య రంగములో శ్రీ గురజాడ మహాకవి తెచ్చిన విప్లవాన్ని వివరంగా తెలియజేశారు. శ్రీ కమాండర్ కె. ఆర్. రావు ఆంగ్లములో ఉపన్యసిస్తూ ముఖ్యంగా కన్యాశుల్కం ద్వారా సాంఘిక రంగంలో గురజాడ తెచ్చిన పరివర్తనాన్ని విపులీకరించారు. శ్రీ ఎ. ఆర్. ధర్మారావు గురజాడవారి జీవితములోని కొన్ని సంఘటనలు తెలియజేశారు. శ్రీ సి. ఆర్. నానప్పమలయాళంలో గురజాడకవిని గురించి వ్రాసిన వ్యాసాన్ని చదివి వినిపించారు. శ్రీ కృష్ణయ్యర్, గురజాడ వారు సాహిత్యములోను, సంఘములోను తెచ్చిన సంస్కరణలను కొనియాడుతూ గురజాడవారి ఉద్బోధలను ఆచరణలో పెట్టటం మనవిధి అన్నారు. ఈ సభ జయప్రదముగా జరగవలెనని ఆశిస్తూ ఇండియన్ యూనియన్ ప్రెసిడెంట్ రాధాకృష్ణన్ అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ దామోదరం సంజీవయ్య ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఆంధ్ర విశాలమహా శ్రీ మాడపాటిహనుమంతరావు కేంద్ర జలవిద్యుచ్ఛక్తిశాఖామంత్రి శ్రీ కె. ఎల్. రావు పంపిన సందేశాలను శ్రీ కె. వెంకటేశము చదివి వినిపించారు.

మహాకవిరచించిన దేశభక్తిగీతాన్ని పూర్ణమ్మ గీతాన్ని అసోసియేషన్ శాఖవారు శ్రావ్యంగా గానం చేశారు. కన్యాశుల్కములోని మొదటి దృశ్యాన్ని ప్రదర్శించటం జరిగింది. డా॥ ఐ. వి. కృష్ణమూర్తి అభినందనములతో ఉత్సవము జయప్రదముగా ముగిసింది. ఎర్నాకులము చుట్టుప్రక్కలఉన్న ఆంధ్రులు ఇంతమంది కలుసుకోవటం మొదటిసారి. ఇప్పటికి 80 మంది సభ్యులుగా ఉన్నారు. ఆంధ్ర అసోసియేషన్‌కు ఒక నియమావళి, సర్వ సభ్య సమావేశములో అంగీకరించ బడిందన్నారు. ఈ సంస్థను రిజిస్టరు చేయించటానికి ప్రయత్నాలు జరుగుతున్నవి.

అధిక లాభాలపైన పన్ను నిబంధనలు

న్యూఢిల్లీ, సెప్టెం 1

1968 వ సంవత్సరపు అదనపు లాభాలపన్ను చట్టం సూపర్ ప్రాఫిట్సు టాక్సుయార్టు) లోని 26 వ సెక్షన్‌కింద తమకు లభించిన అధికారాలను వినియోగించుకొని సెంట్రల్ రెవెన్యూబోర్డు అదనపు లాభాలపన్నుకు సంబంధించి నిబంధనలు యేర్పాటు చేసిందని ఆర్థికమంత్రిత్వశాఖ తాలూకు రెవెన్యూ డిపార్టుమెంటు ఈరోజున జారీచేసిన ఒక పత్రికా ప్రకటనలో తెలుపబడింది అదనపు లాభాలపన్ను నిబంధనలు (1968) అని పేరుయివ్వబడిన ఈ నిబంధనలు 1968 ఆగస్టు 28 తేదీగల భారతదేశపు అసాధారణ గెజిట్ పార్టు 2, సెక్షను 3, సబ్ సెక్షన్ (2) లో ప్రచురించబడినాయి.

అదనపు లాభాల పన్నుచట్టంకింద చర్యలు తీసుకోబడే సందర్భంలో వినియోగించవలసిన వివిధ అధికార సంబంధమైన ఫారాలను ఈ నిబంధనలు నిర్ణయించాయి. అదనపు లాభాల పన్నుకు అనువర్తించబడినట్టి 1961 వ సంవత్సరపు ఆదాయపుపన్ను చట్టపు వివిధ సెక్షన్లలో తీసుకురావలసి అవసరమైన మార్పులనుగూడా ఈ నిబంధనలు నిర్ణయించాయి.

— ....

వెంకట్రావు స్మారక పాఠశాల విద్యార్థులసంఘంప్రారంభోత్సవం

హైద్రాబాదు, సెప్టెం 1

లాల్ దర్వాజ వెంకట్రావ్ స్మారక మాధ్యమిక పాఠశాల విద్యార్థుల యూనియన్‌కు ఇహాళ ఉస్మానియా యూనివర్సిటీ హోమ్‌సైన్సు లెక్చరరు శ్రీ ఎం వి. నరసింహారావు ప్రారంభోత్సవం చేశారు. ఈ దశలో విద్యార్థులు స్వయంపరిపాలనావిధానాన్ని అలవరచుకోవడం భవిష్యత్తులో ఎంతైనా ఉపయోగకరముగా ఉంటుందని శ్రీ నరసింహారావు అన్నారు. విద్యార్థుల క్యాబినెట్‌లో ప్రధానమంత్రిగా ఎన్నికైన విద్యార్థి ప్రతాపచంద్.

విద్యార్థుల క్యాబినెట్ ఎన్నికలను ఏర్పాటుచేసిన హెడ్మాష్టరు శ్రీ జి. కె. మూర్తికీ, నరసింహారావులకూ కృతజ్ఞతలు తెలియపరిచారు. పాఠశాల అభివృద్ధికి పాటుపడిన శ్రీ శివరాజగుప్త మృతికి సంతాపచిహ్నంగా రెండునిమిషాలు మౌనముగా నిల్చున్నారందరూ. జాతీయ గీతంతో సభముగిసింది.

"కాలభావము"పై శ్రీ వసంతరావు వెంకట్రావు వైజ్ఞానికోపన్యాసం

హైద్రాబాద్, సెప్టెంబరు 1

ఆగస్టు 30వ తేదీన హైద్రాబాదు వై.ఎమ్.సి.ఏ.హాలులో తెలుగుభాషా సమితి ఆధ్వర్యమున శ్రీ వసంతరావు వెంకట్రావుచే హైద్రాబాదు అభిజ్ఞ జనసమ్ముఖమున "కాలభావము"అను అంశముపై వైజ్ఞానికోపన్యాసము ఈయబడినది. ఈ సభకు ఆచార్య శ్రీ రావాడసత్యనారాయణ (ఉస్మానియా విశ్వకళాపరిషత్ భౌతికశాస్త్ర శాఖాధ్యక్షులు) సభాపతిపీఠము నలంకరించిరి. అధ్యక్షులు తమ తొలిపలుకులో కాలభావమొక సంకీర్ణభావమనియు అది కార్యనిక, వేదాంత వైజ్ఞానిక దృష్టులలో ప్రత్యేకంగా వివరించబడ వీలుగల భావమనియు ఉగ్గడించారు.

శ్రీ వెంకట్రావు కాలభావ సంకీర్ణతను గురించి ముచ్చటించుచూ ఈ క్రింది రీతిని చెప్పిరి.

"కాలభావానికి ఒకవస్తువుయొక్క చలనం, భ్రమణం అవసరం. భూమి తనలో తను బొంగరంవలె తిరుగుతూ సూర్యుని చుట్టు తిరుగుడూ ఉన్నది. భూమియొక్క ఆత్మభ్రమణం వలన మనకు "దినము" అనే భావము, సూర్యునిచుట్టూ తిరుగుటవలన "సంవత్సరం"అనే భావం కలుగుచున్నది. అందుచేత మన లోకంలో ఒక సంవత్సరమునకు 365 1/4 దినములు.

ఇలాగే ప్రతి గృహంలోనికి కాలమానాలుంటాయి. చంద్రుడు భూమి చుట్టూ తిరుగుతున్నందున మనకు చాంద్రమాసము వచ్చినది. అది మాసము అనుభావాన్ని సృష్టీకరించినది. సౌరసంబంధమైన మేషాది మాసాలున్ను చాంద్రమాసాలయిన చైత్ర, వైశాఖాదులు మనకు సులభగ్రాహ్యాలు.

కాలం ఒక నదీప్రవాహం వంటిది అనుకుంటే ప్రతివ్యక్తి ఆ నది ఒడ్డున కూర్చున్నట్లు భావించవచ్చును. ఐతే ఆ వ్యక్తి మేడ మాత్రము త్రిప్పలేడు. నది ప్రవహిస్తూ ఉంటే అతని కెదురుగా మన్న నీటిభాగం వర్తమానాన్ని దాటిపోయిన నీరు భూతకాలాన్ని, తన ముందుకు వచ్చేది భవిష్యత్తు అని నిరూపిస్తూ ఉంటుంది.

ఇక రాత్రి నక్షత్రాలను చూస్తే మనం వాటి భూతకాల భాగాలను మాత్రమే చూడగలము. నక్షత్రాలు మనకి నాలుగున్నర కాంతి సంవత్సరాల నుండి నూరుకోట్ల కాంతి సంవత్సరాల దూరం వరకు వ్యాపించి ఉన్నవి.

ఒక కాంతి సంవత్సరమనగా, సుమారు ఆరులక్షలకోట్ల మైళ్ళు. ఈ రాత్రి మనము ధ్రువనక్షత్రాన్ని చూస్తే దాని ఇప్పటి రూపు కనిపించదు, కాని 1085 సంవత్సరముల క్రిందట అది ఎట్లా ఉండేదో మాత్రమే తెలిసికోగలము. ఏమంటే 1085 సంవత్సరముల క్రిందట ధ్రువుని విడిచిన కాంతి, ఇంతకాలం ప్రయాణము చేసి, యీ నాడు మన కంటిలో పడును.

అందుచేత నక్షత్రముల విషయములో వాటి వర్తమానాన్ని ఎప్పుడు తెలిసికోలేము. ఇక భూలోకములో వేగవంతమైన విమానాలలో ప్రయాణము చేస్తే సూర్యుడు పడమటను ఉదయిస్తూ ఉన్న దృశ్యాన్ని చూడగలము. అంటే కాలములో తిరోగమించడానికి కూడా అవకాశం కల్గుతుంది. ఇవిఅన్నియుకూడాకాలాకాశ అవినాభావసంబంధంయొక్క ఆశ్చర్యకరమైన ఫలితాలు.

అధ్యక్షులు తుది పలుకులో శ్రీ వెంకట్రావు ఉపన్యాసధోరణిలో ఎత్తుకొనిన దేశంలో సౌకర్యత్రి ముందు వెనుకలకు పోవ సమర్థుడగునట్లు ఆత్మశక్తిని పెంపొందించుకొనిన మానవుడు; కాలమునందు కూడా ముందువెనుకలకు పోగలడను భావము సమర్థించు వెంకట్రావుగారి అనుభూతి భూతార్థములతో, ఆ మార్గమున తమకు కలిగిన అనుభవములనుగూడా బోధించి, విజ్ఞులు ఆత్మశక్తిని ప్రజ్వలింపచేసి యోగిక ప్రత్యక్ష దర్శనమును సాధించుటకయి ఉపాయములను వెతికి యత్నించినచో, లోకమునకు శాంతిచేకూరునని ఆశించుచూ తమ తుది పలుకులు ముగించిరి.

తరువాత శ్రీ మేడేపల్లి వరాహ నరసింహస్వామి (తెలుగుభాషా సమితి సంగాహకులు) అధ్యక్షులకు, ఉపన్యాసకులకు డాక్టరుసుబ్బారెడ్డికి సమర్పించిన కృతజ్ఞతాపూర్వక ధన్యవాదములతో సభాకార్యము ముగిసినది.

ఉపన్యాసానంతరమున అమెరికా సంస్కృతి కేంద్రము వారిచే వైజ్ఞానిక విషయవ్యంజకములగు ఫిల్ములు ప్రదర్శింపబడినవి.

....

సింగపూర్‌కు స్వాతంత్ర్య లబ్ధి

సింగపూర్, సెప్టెం 1

సింగపూర్‌ను సర్వ స్వతంత్ర రాజ్యంగా ప్రధానమంత్రి లీ ప్రకటించారు.

సార్వాక్, ఉత్తర బోర్నియో వ్యయం పరిపాలనాధికారం సాధించింది. మలయాతోసహా ఈమూడు ఒక సమాఖ్యగా త్వరలో రూపొందనున్నవి.

అక్టోబరు నెలలో దుర్గాపూజ

పండితుల నిర్ణయం

దర్భాంగ, సెప్టెం 1

దుర్గాపూజ అక్టోబరు 18 వ తేదీ నుండి జరుపాలని ఇక్కడ సమావేశమయిన దాదాపు నాలుగుమంది జ్యోతిష్కులు, పండితులు నిర్ణయించారు.

రెండు రోజులపాటు జరిపిన సమావేశానికి మిథిల, బెంగాల్, మహారాష్ట్ర, ఉత్తర ప్రదేశ్, ఒరిస్సానుండి ప్రముఖులు విచ్చేశారు.

సార్వాక్‌కు ఇండోనేషియా- ఫిలిప్పైన్స్ బృందాల రాక

సార్వాక్, సెప్టెం 1

ఉత్తర బోర్నియో, సార్వాక్‌లలో మలేసియా సమాఖ్య నిర్మాణముపయి సమితి బృందాలు జరిపే పరిశీలనను పర్యవేక్షించడానికిగాను ఇండోనేషియా, ఫిలిప్పైన్స్ బృందాలు నేడు సింగపూర్ నుండి యిక్కడికి అరుదెంచారు.

సమితి బృందాలు తమ పనిని గత సోమవారంనుండే ప్రారంభించాయి. మలయా, బ్రిటిష్ పరిశీలకులు హాజరౌతూనే ఉన్నారు.

నేచదివిన ఉత్తమగ్రంథం:

"ఆనందం జీవనది"

తెల్లవారినప్పటి నుంచి-

ప్రతినిత్యమూ, అదేనగరాన్ని, అవే వీధులను, ఆ వ్యక్తులనే చూస్తుంటాం. కాని, పరిశీలనగా చూస్తే ప్రతిరోజూ కొత్తదనం కనుపిస్తుంది. ఒక్కమారు వెనక్కుతిరిగి "నిన్న"లోకి చూస్తే, నిన్నటికీ నేటికీ యెంతో వ్యత్యాసం ఉన్నట్లు స్పష్టంగా కనిపిస్తుంది.

సాహిత్యంలోకూడా అంతే. అందులో ఆశ్చర్యమేముంది? సాహిత్యానికి ఒక నియమం, మిగతా ప్రపంచానికి ఒక నియమం ఎందుకు వుండాలి?

దేశంలో ప్రయోగశాలల సంఖ్య పెరుగుతున్నది. శాస్త్రజ్ఞులు ఎన్నో కొత్త విషయాలను వెలుగులోకి తీసుకొస్తున్నారు. పరిశ్రమరంగంలోనూ అది జరుగుతున్నది. సాహిత్యంలో కూడా అదే జరుగుతున్నది. వాస్తవం చెప్పాలంటే- నవ్యతకోసం, మున్నెన్నడూ వెలుగులోకి రాని కొత్తదానికోసం- మానవుడు చేస్తున్న ప్రయత్నాలే అందుకు కారణం.

సాహితీరంగంలో కూడా జరుగుతున్న యీ అన్వేషణే "ఆనందం జీవనది".

కాలానికి అనుగుణముగా ఎన్నో కొత్త మార్పులు వస్తున్నాయి. ప్రజల అభిరుచులు మారుతున్న కొద్దీ అన్ని రంగాలలోని ప్రక్రియలతో పాటు సాహితీరంగంలోని ప్రక్రియలు కూడా మారుతున్నాయి. ఆ పరిణామం యొక్క స్వరూపం చక్కగా ప్రతిబింబించింది యీ గ్రంథంలో.

పాతరోత. ఎవరెన్ని అనుకున్నా రోత రోతయే. "ఓల్డుఇజ్‌గోల్డు" అని ఎవరయినా తిరిగి సమాధానం చెప్పవచ్చును. కాని యీ ఆంగ్ల పలుకుబడి యీ రోజుల్లో ఒక్కగోల్డుకు మినహాయించి, మరిదేనికీ వర్తించదు. రచయిత శ్రీ గోపాల చక్రవర్తి గారు చేసింది. కేవలం సాహసం మాత్రమే కాదు, సమంజసం కూడా.

చక్కనైన యీ భావాల సంపుటి "ఉపోద్ఘాతం"తో ప్రారంభమై "ఆనందం జీవనది"తో ముగుస్తుంది. ముద్దొచ్చే, అందమయిన వాక్యాలు, ఆ వాక్యాలలో చక్కగా తీర్చిదిద్దబడిన రత్నాలమాటల మూటలు కనుపిస్తాయి.

ప్రతి గ్రంథాన్ని చదవటానికీ, ఆ చదివినది చక్కగాఅర్థంచేసుకోవటానికీ స్థాయీ ప్రమాణమూ వుండాలి. కేవలం చక్రవర్తిగారి గ్రంథమే కాదు- ఎవరిగ్రంథం చదవాలన్నా ఆ స్థాయి అవసరం- ఉదాహరణకు కవిత్రయం భారతం తీసుకొందాం. సాహిత్యంలోని మెళకువలు, పద్యరచనలలోగల స్థాపు తెలియనివారికి ఆ మహాగ్రంథం కేవలం తాటాకుల సంపుటిగానే కనుపిస్తుంది. చక్రవర్తిగారి గ్రంథంకూడా అంతే. ఉన్నతభావాలపొందిక ఈరచన అంత ఉత్తమ స్థాయిలో ఊహించగలిగిన నాడే అలా ఊహించగలిగిన వారికే యీ గ్రంథంలోని విశిష్టత పూర్తిగా తెలుస్తుంది. ఏదో కథవలెనో నావలికవలెనో వుంటుందని, "లౌకిక అనందం" పొంద గలుగుతామన్న భావంతో యీ గ్రంథం చదవటానికి పూనుకోవటంవల్ల చదువరులకు ప్రత్యేకమయిన ప్రయోజనంలేకపోగా తమ బలహీనతల వల్ల, రచయితను అపార్థం చేసుకొనే ప్రమాదం వుంది.

"రేపటిమనిషి"ని కవి ఎంతచక్కగా ఊహించాడో పరిశీలిద్దాం. ఈ సందర్భంలో శ్రీ చక్రవర్తిగారు "ఒక ఆధునిక కవిసమయం" జ్ఞప్తికి తెస్తూ, తెచ్చుకొంటూ.

భవిష్యత్తులో మానవుడి తలపై బాధలముళ్ళ కిరీటం వుండదు- అని అంటారు. అందులో- ఆఒక్క "భావము"లో యెంతో అర్థం ఇమిడి వుంది. సమకాలీన ప్రపంచంలో జరుగుతున్న సంఘటనల వెలుగులో రచయిత భవిష్యత్తును, భవిష్యత్తులో వుండే మానవున్నీ ఊహించగలిగాడు- అక్కడే- నాలుగోప్రపంచ "యుద్ధం రాదు- మనిషిమీద మనిషి విసురుకోడములుకు" అన్న చిన్ని వాక్యములో కూడా యెంతో గూఢార్థం వున్నది. యుద్ధం రాకపోవటానికి యెక్కువ అవకాశాలున్నాయని - ఒక వేళ ప్రపంచ పరిస్థితులు తలకిందులయి యుద్ధంవచ్చినా "ములుకు" విసిరికోవలసిన అవసరం లేదని- అ తకన్నా పెద్ద ఆయుధాలే ఉపయోగించుకోవచ్చునని కలిసమయం. చక్రవర్తిగారి ఊహాశక్తికి అంతకంటే ప్రత్యక్ష నిదర్శనం ఏమికావాలి?

ఈ రచనలో రచయిత పాండిత్య ప్రతిభకూడా గోచరిస్తుంది. కొత్త దనంకోసం అక్కడక్కడ "సూపర్ సానిక్ జెట్" - "ఇండియన్" "క్రిటిక్" "సైఫాయిడ్" (గీతా), మొదలయిన ఆంగ్లమాటలను ఎక్కువగానే వుపయోగించినా, వేరొకవైపు కవిప్రతిభను చాటే ఉపమానాలు, కవిసమయాలు కోకొల్లలుగా కానవస్తాయి. ఉదాహరణకు ఒకానొక "గీత"లో;

గళనిండా బాధల దందళూకాలు
తలపై ఒకవంక వంకర సమస్యల
చంద్రవంక
మరోవంక సకులాల అలల గంగ
శోకాలు
సగటు మనిషి ఒక విధంగా
సాక్షాత్తూ పరమశివుడు.....

అంటూ సాగిపోతుంది. మానవుణ్ణీ, మానవుడి పరిస్థితిని, "సగటు"న సమాజము యొక్క నిజమైన పరిస్థితినీ యిలాంటి చక్కని గేయాల్లో, భావపొందికతో, రచయిత కన్నులకు కట్టినట్లు మనముందు వుంచాడంటే అతిశయోక్తి ఏమీలేదు.

మరొక చోట "ప్రపంచమొక పాగల్‌ఖానా" అంటాడు రచయిత. ఒక్కవాక్యంలోనే వున్నది ప్రపంచ సైజు అంతా.... ప్రపంచం ఏమిటో, ప్రాపంచిక వ్యవహారాలు ఎలా వుంటాయో చక్రవర్తి చక్కగా అవగతం చేసికొన్నారు. అక్కడే ఆగటారు. "కొందరి బ్రతుకు ఖరీదు చెల్లని అణా" అదీ వాస్తవమే.

మార్గదర్శి అనే మరో "కవిత"సుప్రసిద్ధ సినీదర్శకుడు, నిర్మాతఅయిన శ్రీ శాంతారాం నిర్మించిన "దో ఆఖేఁ బారాహాథ్" చిత్రంలోని కథానాయకుణ్ణి దృష్టిలో వుంచుకొని వ్రాస్తాడు. అతడు "మరీమంచివాడు. కరీటంలేనివాడు; సర్పాలకుసైతము జోలపాటపాడు; అతడే "రెండుకళ్ళ పన్నెండుచేతుల నాయకుడు." ఈ విధంగా అతనిలోగల ప్రత్యేకతను మరొకమారు, వాస్తవికత, మానవత్వపు వెలుగుల్లో, మనకు ప్రదర్శింపచేస్తాడు.

"ఇబ్బంది ప్రయాణం" అన్న మరో రచనలో "యన్. జి. వో" స్థితిని సమీక్షించటం జరిగింది. మనమంతా ఈనాడు "బెల్ ఫేర్ స్టేట్ బస్" లో ప్రయాణం చేస్తున్నా, ఆటంకాలు మాత్రం ఎన్నో వున్నాయని-గమ్యం చేరటం తథ్యమని చెపుతూ జీవితాలను "హరిశ్చంద్ర" నాటకంతో పోలుస్తూ చివరకు కాని సుఖాలు లభించవని దాని సారాంశం. అప్పటికి ధరలు తగ్గినా, వేతనాలు సమృద్ధిగా పెరిగినా తలమాత అంతరపోతుందని రచయిత అంగీకరిస్తాడు.

"ఆనందం జీవనది" అన్న చివరి గీతంతో గ్రంథంముగుస్తుంది"అందులో "మంచితనం" యొక్క ఆవశ్యకతను ప్రస్తావిస్తూ, తద్వారా "మదివులకిస్తుందనీ" "మైత్రి వికసిస్తుందనీ" కవి పేర్కొంటాడు. అప్పుడే- "గెలుపు మనది" "జీవితమైదానంలో ఆనందం జీవనది"అయి ప్రవహిస్తుందని శ్రీ చక్రవర్తి ఊహించటంలో ఆ వాస్తవికత ఏముంది.

ఈ గ్రంథములో మరో కొత్తదనం వుంది. పీఠిక, ముందుమాట, తొలి పలుకు, అంకితం-మొదలయిన "రోత"లతో విసిగించక చివరన "స్నేహాంజలి ఘటిస్తూ" రచయిత నిష్క్రమిస్తాడు- కవితను పాఠకుల హృదయాల్లోకి చొప్పిస్తూ.

స్నేహాంజలి ఘటించటంలో కూడా- ఎంతమాధుర్యం కనిపిస్తుంది? ఎంత సవ్యత గోచర

4వ సంయుక్త వారం!
ఆర్. ఆర్. ఫిలిమ్స్:
గర్ల్స్ హాస్టల్
దర్శకత్వం: రవీంద్రదేవ్. సంగీతం: రవి.
తా: అజిత్, నవనీజయవంత్, జానీవాకర్.
ప్యాలెస్ మనోహర్
హైదరాబాద్ సికింద్రాబాద్
ఆటలు: 3-30, 6-30, 9-30
శ్రీ బాలాజీ పిక్చర్స్ విడుదల.

13 వ వారం!
ఆర్. సి. తల్వార్స్:
ఏక్ దిల్ సౌ అఫ్సానే
సంగీతం:- శంకర్ జైకిషన్
అశోక్-హైదరాబాద్
ఆటలు: 3-00, 6-15, 9-30
5 వ వారం!
రీగల్-బొరంగాబాద్
మరియు
శ్రీశాయ్ టాకీస్-బొలారం
—రామకృష్ణా పిక్చర్స్ విడుదల.

నేటి నుండి 5వ తేదీ వరకు
ప్రతిరోజు 2-30 గం.
ప్రత్యేక మ్యాట్నీలు
చంద్రహారం
(కొత్త పింటు) (తెలుగు)
తా: ఎన్. టి. రామారావు, రేలంగి, జి. వరలక్ష్మి.
కమల్
హైద్రాబాద్

నేటి రాత్రి
శ్రీ వేంకటరామా ఫిలిమ్స్ వారి:
విష్ణుమాయ
తా: కృష్ణకుమారి, జయంతి, కాంతారావు, రాజనాల, రఘురామయ్య, శివరావు.
కమల్
హైద్రాబాద్
ఆటలు: 6-15, 9-30.
—ధనలక్ష్మి పిక్చర్స్ విడుదల.

నేటి నుండి 5వ తేదీ వరకు
ఉదయం 11-30 కు
ప్రత్యేక ఆటలు
స్వప్నసుందరి
తా: వాగేశ్వరరావు, అంజలీదేవి, ముక్కామల, శివరావు.
కమల్
(హైద్రాబాద్)

8 వ సంయుక్త వారం
కౌసల్య ప్రొడక్షన్స్:
మంచిరోజులు వస్తాయి
తా: జమున, జగ్గయ్య, కాంతారావు, రాజనాల, రమణారెడ్డి.
సాగర్-హైద్రాబాద్
ఆటలు: 2-45, 6-00, 9-30
ప్యారడైజ్-సికింద్రాబాద్
ఆటలు: 6-00, 9-30.
—పూర్ణా పిక్చర్స్ విడుదల.

పాలకుర్తి సామెతలు

మెసర్ కల్యసూర్యనారాయ
ఉస్మాన్ సాహెబ్ అండ్ కమీషన్ ఏజంటు
నెం. 41412 (422 62)
హైదరాబాద్, ఆగస్టు 31
(క్వింటల్ ధరలు)

(క్వింటల్ అంటే 100 కిలోగ్రాములు)	
పాలాకులుబియ్యం	57-00 60-00
గుజ్జులు	63-00 64-00
19 నెంబర్లు	54-00 59-00
దొడ్డుబియ్యం	52-00 53-50
బసంగి	53-00 55-00
నానకరాములు	60-00 64-00
బంగారు తీగెలు	70-00 72-00
గొట్టెబియ్యం	47-00 50-00
24 నెంబర్లు	68-00 70-00
ఎస్.కె.కె. బియ్యం	67-00 69-00
కొత్తసాంబర్లు	66-00 78-00
పాతసాంబర్లు	67-00 79-00
కుసుమబియ్యం	61-00 62-00
పచ్చజొన్నలు	81-00 85-50
చట్టిజొన్నలు	29-00 37-00
తెల్లజొన్నలు	40-00 45-00
పసుపు	140-00 145-00
కందులుపెద్దవి	61-00 63-50
కందులుచిన్నవి	55-00 59-50
మినుములు	58-00 64-50
సెనగలు	40-00 43-50
పెసలు	35-00 40-50
ఉలవలు	30-50 31-50
బెలం	110-00 118-00
మిరపకాయలు	200-00 270-00
చింతపండు	45-00 65-00
ఉల్లిగడ్డ	25-00 32-00
యెల్లిగడ్డ	80-00 95-00
తెల్లనువ్వులు	85-00 100-00
ఆముదాలు	55-00 58-00
ధనియాలు	50-00 65-00
కుసుమలు	43-00 47-00
ఇలాతిపల్కుపెద్దది	104-00 107-00
ఇలాతిపల్కు సం॥1కి	78-00 84-00
బన్సిగోధుమలు	51-00 64-00
శర్బతిగోధుమలు	51-00 57-50
కందిపప్పు పెద్దది	85-00 87-50
కందిపప్పు చిన్నది	77-00 79-00
సెనగపప్పు	53-00 56-00
మినుపపప్పు	90-00 95-00
పెసరపప్పు	58-00 65-00
పల్కు నూనె 10కిలో	19-75 19-81
కల్నిపిండి	26-00 26-25
పత్తిగింజలు	34-00 37-00

దక్షిణ ఆఫ్రికాలో పాశవిక న్యాయం

దక్షిణాఫ్రికా రిపబ్లిక్‌లో వొక చట్టాన్ననుసరించి జాతి విద్వేషకులు ఏ ఆఫ్రికన్ పౌరుడినైనా వారంటు లేకుండా అరెస్టు చెయ్యవచ్చును. అరెస్టు చేయబడినవారు 90 రోజుల పాటు వేరువేరుగా జైళ్లలోవుంటారు.

వారిని న్యాయవాదులుగానీ, బంధుమిత్రులుగానీ కలుసుకోడానికి వీలులేదు. వారిని విడుదల చేయమని న్యాయస్థానం ఆదేశించజాలదు.

నేస్తుని "బస్సుకోలు ప్రకటన"లో గురించిన చట్టములో వెర్వోర్డు ప్రభుత్వం వొకపెద్ద మార్పుతీసుకువస్తూంది. ఇప్పుడున్న చట్టం ప్రకారం నేరస్తుడు వొక మెజస్ట్రేటు ముందు తననేరాన్ని వొప్పుకుంటేనే అది కోర్టులో సాక్ష్యముగా పరిగణించబడుతుంది.

కాని కొత్త చట్టంలో నేరస్థునకు యీవిధమయిన రక్షణ వుండదు. కోర్టులో పోలీసులు, నేరస్థుడు తమ దగ్గర నేరం వొప్పుకున్నాడంటూ యేమి చెప్పినా చెల్లుతుంది.

పోలీసులు నేరస్థులను కొట్టిరుచి, హింసించి నేరం వొప్పుకునేట్టు చేయడం సులభమౌతుంది. కొత్త చట్టము ప్రకారం నేరస్తుడ్ని బహిరంగన్యాయస్థానంలోకి తీసుకురా నవసరముండదు. కాబట్టి, పోలీసులు దర్యాప్తు సమయములో పెట్టిన చిత్రహింసలను వాడు బయటపెట్టడానికి అవకాశ ముండదు.

విచ్ఛిన్నకర చర్యలు జరిపారనే నేరంమీద యిటీవల నలుగురు భారతీయులను అరెస్టు చేసి చిత్రహింసలు పెట్టేరు.

ఒకడిని భుజంమీద, మరొకడిని చేతిమీద, యింకొకడిని రొమ్ముమీద తుపాకీతో కాల్చి గాయపరిచారు. ముగ్గురిని నేరం వొప్పుకునేట్టు చేశారు. వారికి ఒకొక్కడికి పదేళ్ళు జైలుశిక్ష పడింది.

ఈవిధంగా పోలీసుల అమానుష హింసాకాండ మితిమీరి పోతూంది.

ఇక రాజకీయ నేరాలను జైళ్లలోగానీ, "ప్రత్యేక స్థలాల"లోగానీ విచారణ జరపాలనుకుంటున్నారు అధికారులు. కొత్తచట్టం ప్రకారం అటార్నీ జనరల్ నిర్ణయించిన విధంగా యెక్కడయినా, యెప్పుడయినా విచారణ జరగవచ్చును.

పోలీసులు కోర్టువారిఅధికారాలను చేజిక్కించుకుని రాజకీయ నేరస్తుల పేర్లను రహస్యంగా వుంచడానికి నిర్ణయించారు. ట్రాన్స్‌వాల్‌లో వొక చిన్న పట్టణమైన వెస్లీలో పోలీసులు మూక వుమ్మడిగా అరెస్టులుజరిపి 160 మందిని కోర్టుకు తీసుకువచ్చారు. కాని వారిమీద చేయబడిన అభియోగాలేమిటో పత్రికా విలేఖరులకు చెప్పలేదు. కేసులకు సంబంధించిన విషయాలన్నీ రహస్యంగావుంచారు.

జోహాన్స్‌బర్గులో కూడా ఇదేవిధముగా జరిగింది.

ఖైదీలువిచారణ జరగకుండానాలుగయిదు మాసాల పాటు జైలులోనే వుంటున్నారు. తర్వాత వారు విచారణలో నిర్దోషులని తేలినా నష్టపరిహారమేమీ వుండదు. వారికి ఉద్యోగము ఊడిపోతుంది.

ఈ దౌర్జన్య విధానాన్ని దేశములో నూ, విదేశాలలోనూ అంతావ్యతిరేకిస్తూ వుండడంవల్ల వెర్వోర్డు ప్రభుత్వం, చట్టాలనుధిక్కరించేప్రవర్తించే "హక్కు"నూ, జాతివిద్వేషవిధానాన్ని వ్యతిరేకించేవారిని అరెస్టుచేసి నేరారోపణ గాని, విచారణ గాని లేకుండా నిర్బంధించడానికి "హక్కు"నూ" చట్టసమ్మతం చేయవలసిన నిచమయినపనిని పార్లమెంటుమీద పెట్టింది. కాని యీ నిర్బంధాలన్నీ ప్రజల ప్రతిఘటనోద్యమాన్ని విచ్ఛిన్నం చేయజాలవు.

(జాన్‌గార్డ్‌నర్)

కామారెడ్డిలో ఆక్ట్రాయి పన్ను విధింపునకు ప్రారంభోత్సవం

లక్ష రూపాయల రాబడి చేకూరగలదని వెల్లడి

(గోలకొండ పత్రిక విలేఖరి)

కామారెడ్డి, సెప్టెం 1

కామారెడ్డిలో ఆక్ట్రాయి పన్ను విధి పునకు డిప్యూటీ కలెక్టర్ శ్రీ వసీ అహమ్మద్ నేటి ఉదయం 10-30 గంటలకు ఇక్కడ ప్రారంభోత్సవము చేశారు. ఈ ప్రారంభోత్సవానికి పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ గంగాగౌడ్ అధ్యక్షత వహించారు. ఈ సమయంలోనే బెల్లం తీసుకుని లారీ యిక్కడికి రాగా, దానిపై నాలుగు రూపాయల పన్ను విధించడంతో ఆక్ట్రాయి అమలులోనికి రావడం విశేషం. కామారెడ్డికి దినబెల్లంవ్యాపారి శ్రీ రాజయ్య ఈ పన్ను కట్టినారు.

ఈ కామారెడ్డిలో ఆక్ట్రాయిపన్ను విధింపుద్వారా లక్ష రూపాయలకు పైగా రాబడి రాగలదని భావిస్తున్నారు. దీన్ని అమలు పరచడానికి దాదాపు 40 వేల రూపాయలు వ్యయం కాగలవని అంచనా.

ఇక్కడ ఒక చెక్ పోస్టు, నాలుగు బేరియర్ పోస్టులు ఉంటాయి. పురపాలక సంఘానికి ఈపన్ను విధి పువల్ల లాభాలు చేకూరగలవనీ, ఆర్థిక వృద్ధి పనులుకొనసాగించడానికి అవకాశాలు కలుగుతాయనీ, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ మహమ్మద్ అబ్దుల్ జమీల్ తెలిపారు.

శ్రీ గంగాగౌడ్ మాట్లాడుతూ ప్రజలు ఇతోధికంగా సహకరించాలని, కోరినారు. ఈ ప్రారంభోత్సవానికి పుర ప్రముఖులు, మునిసిపల్ సభ్యులు తదితరులు అత్యధిక సంఖ్యలో హాజరైనారు.

—....—

విశ్వవిద్యాలయ ప్రవేశ పథకంకిందతాత్కాలిక కమిషన్లు

సంచార ఎన్నిక బోర్డులచే తుది ఎన్నిక

న్యూఢిల్లీ, సెప్టెం 1

విశ్వవిద్యాలయ ప్రవేశ పథకము కింద తాత్కాలిక కొద్దికాలపు రిగ్యులర్ కమిషనులు మంజూరు చేయటానికిగాను అభ్యర్థులను ఇంటర్వ్యూ చేయటానికై ఐదు సంచార ఎన్నిక బోర్డులను యేర్పాటు చేయాలని భారత ప్రభుత్వం నిశ్చయించింది. కలకత్తా, ఢిల్లీ, జలంధర్, మద్రాసు, పూనా నగరాలలో ఈ బోర్డులువుండి సెప్టెంబరు 2వ వారంనుంచి యివి పని చేయవారంభిస్తాయి.

ఇంజినీరింగు కళాశాలలలో ఇంజినీరింగుకోర్సులలోఆఖరేడులోగానీలేదా దానికి ముందుటేడులోగానీ వున్న విద్యార్థులకు ఈ విశ్వవిద్యాలయ ప్రవేశ పథకంకింద సైన్యములో తాత్కాలిక కొద్దికాలపు కమిషనులు మంజూరు చేయబడుతాయి. ఈ విశ్వవిద్యాలయ ప్రవేశ పథకము క్రిందకేడు ఆరంభించబడింది. ఆరంభఎన్నిక బోర్డులు ఈఅభ్యర్థులనుమొదట్లో ఇంటర్వ్యూ చేసి ఎన్నిక చేస్తాయి. ఇప్పుడు యేర్పాటు చేయబడుతున్న ఈ సంచార బోర్డులు తుదిఎన్నిక చేస్తాయి. సర్వీసుల ఎన్నికబోర్డు ఆపైన యింటర్వ్యూ చేయటం వుండదు. అయితే విద్యార్థులు పఠిస్తున్న కళాశాలకు సమీపంలోఉన్న సైనిక ఆసుపత్రిలో అభ్యర్థులకు వైద్యపరీక్ష జరుపబడుతుంది. ఆఖరేడు చదువుతున్న విద్యార్థుల విషయంలో వారు వైద్యరీత్యా తగివున్నట్లు నిర్ణయించబడిన తేదీ నుంచి తాత్కాలిక కమిషన్ యివ్వబడుతుంది. కానీ ఆఖరేడుకు ముందు సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు వారు ఆఖరేడు కోర్సులో ఏ సంవత్సరంలో ప్రవేశిస్తారో ఆ యేటినుంచి ఈ తాత్కాలిక కమిషన్ మంజూరు చేయబడుతుంది.

తాత్కాలిక కమిషన్ మంజూరు చేయబడిన విద్యార్థులకు వారు కళాశాలలో చదువుతున్నపురు గూడా 2వ లెఫ్టినెంట్‌వలె నెలకు రూ. 400 జీతం యివ్వబడుతుంది. అయితే వారికి యితర సౌకర్యాలు, భత్యాలు యివ్వబడవు. ఎన్నిక చేయబడిన అభ్యర్థులు కళాశాల విద్యను, ఆ తర్వాత డెహ్రాడూన్‌లోని భారతీయ సైనిక పరిషత్తులో శిక్షణను విజయవంతంగా పూర్తి చేసినట్లయితే ఈ తాత్కాలిక కమిషన్‌ను కొద్దికాలపు కమిషన్‌గా మార్చటం జరుగుతుంది.

.....

లండన్‌లో వివిధదేశాల నర్సుల సమావేశం

అక్టోబరు 14 నుంచి 18 వరకు

లండన్, సెప్టెంబర్ 1

లండన్‌లో అక్టోబరు 14 నుంచి 18 వరకూ జరిగే నర్సింగ్ పరికరముల 4వ ప్రదర్శన, నర్సుల సమావేశానికి వివిధ దేశాలనుంచీ 12,000 మంది నర్సులు వస్తారని అంచనా.

కామన్‌వెల్తులోని చాలా మంది నర్సుల సహాయంతో తయారు చేసిన కామన్వెల్తు లేపిస్ట్రీ యీ ప్రదర్శనలో ఒక విశేషము.

అందు ఒక నర్సూ, ఒక ఆయా, కామన్వెల్తు దేశాల జాతీయ పుష్పములూ వుంటవి. సమావేశానికి రాణి డాక్టరు లార్డు ఇవాన్స్ అధ్యక్షత వహిస్తారు.

నర్సింగ్ వృత్తికి ఉపయోగపడే 24 ఉపన్యాసములు జరుగుతవి. ప్రదర్శనలో మందులూ, నర్సింగ్ వృత్తికి ఉపయోగపడే పరికరములూ, రోగులకు ఉపయోగపడే ఆహారములనూ, నర్సుల దుస్తులవంటి వాటినీ చూపిస్తారు.

సీటిలో ఫొటోలు తీసే కెమేరా

మాస్కో, సెప్టెంబరు 1

సోవియట్ యూనియన్‌లో తయారుచేయబడి, సీటిలో దానంతటదే ఫొటోలుతీసే కెమేరాను, ఏడాది క్రితం పశ్చిమోత్తర అట్లాంటికు సముద్రంలో న్యూఫౌండులాండ్‌కి దక్షిణాన పరీక్షించారు.

దాని సహాయంతో అఖిల సోవియటు మత్స్య, సముద్ర పరిశోధక సంస్థవారు సముద్రంలో 60-70 మీటర్ల అడుగునవుండే చేపల గుంపులను ఫొటోలు తీశారు. వాటి ప్రవర్తన ఎలా వుంటుందో పరిశీలించారు.

అస్‌ఖాబాద్ అనే పెద్ద చేపలుపట్టే ఓడమీద శాస్త్రజ్ఞులు అనేక ప్రయోగాలు చేశారు. నీటి అడుగున చేపల గుంపులున్నాయని ఆ ఓడలోనుండే హైడ్రోకాస్టిక్ సాధనం తెలుపగానే ఓడ అక్కడ ఆగిపోతుంది.

చేపలను పట్టడానికి ముందు ఈ కెమేరాను నీటిలోపలికి దించుతారు. అది అనేక ఫొటోలు తీస్తుంది. ఆ ఫొటోలు అప్పటికప్పుడే డెవలప్ అయి బొమ్మలు వస్తాయి.

ఫలితాలు చాలా సంతృప్తికరంగా వున్నాయి. చేపల్నిపట్టి పైకిలాగేవలె మాటి మాటికి అడ్డం వస్తున్నాకూడ, ఈ కెమేరా చక్కని ఫొటోలు తీసింది.

ఈ కెమేరాను పైన చెప్పిన సంస్థలోని సాంకేతిక బృందంవారు డిజైను చేసి తయారు చేశారు. వైడ్ యాంగిల్ లెన్సు, రెండు ఫ్లాష్ లైట్లు, దానంతటదే పనిచేసే సాధనం అమర్చబడిన "లెనిన్ గ్రాడ్" అనే ఆ కెమేరా, "మొలినియా" బ్యాటరీతో పని చేస్తుంది.

ఇవన్నీ లోతునవుండే బలమైన నీటి ఒత్తిడిని తట్టుకోగల ఒక ఉక్కుపెట్టెలో అమర్చబడి వుంటాయి. నీటిలోపల ఫొటోలు తీసేటప్పుడు లెన్సుకి షటర్ బావంతటదే నిర్ణీత సమయంలో నిర్ణీత విరామంప్రకారం పనిచేస్తూ వుంటుంది.

సముద్రపు అడుగు భాగాన్ని ఫొటోలు తీయడానికిగాను ఈ కెమేరా వుంచిన ఉక్కుపెట్టె క్రింది భాగంలో ఒక ప్రత్యేక లోహపు బరువు అమర్చబడింది. ఈ లోహపు ముక్క నేలను తాకగానే కెమేరా ఫొటోతీసి వేస్తుంది.

ఆ సంస్థవారు చేస్తున్న పరిశోధనలలో, ఈ కెమేరా చాలా ఉపయోగకారిగా వుంది. ఉదాహరణకు, నార్వే సముద్రంలో చలికాలంలో పోగుఅయే చేపల గుంపులు ఎలా ప్రవర్తిస్తాయో పరిశీలించడానికిది చాలా బాగా సహాయంచేసింది.

ఇటీవల ఆ సంస్థకు చెందిన బృందం ఒకటి దూర ప్రాచ్యానికి వెళ్ళింది. అక్కడ ఓఖోట్‌స్కీ సముద్రపు పశ్చిమ తీరంలో వుండే కామ్‌చట్కా అనే పీఠభూమిని పరిశీలించారు. వాటిని 600 పైగా ఫొటోలు తీశారు.

ఇప్పుడీ కెమేరా ఇంకా అభివృద్ధి చేయబడింది. ఈ కొత్త మోడల్‌ని పి. ఎఫ్. ఎ-5 అంటారు. ఇది పాతదానికంటె చౌకగాను, తేలికగాను వుంటుంది. దీని బరువు 20 కిలోగ్రాములు.

తేలికగా వుండటం, సులువుగాను, నమ్మకంగాను పనిచేయడం మొదలైన లక్షణాలు కలిగి వున్నందువల్ల చేపల వ్యాపారంచేసే సంస్థలుకూడ దీనిని విరివిగా వాడుతున్నారు.

పైసంస్థకు చెందిన కార్ఖానాలో దీనినిప్పుడు ఎక్కువ సంఖ్యలో తయారు చేస్తున్నారు.

....—

దసరా, దీపావళి సెలవుల్లో మార్పులు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 1

దసరా, దీపావళి పండుగల సందర్భముగా యిచ్చే శలవులలో భారత ప్రభుత్వం మార్పులు చేసింది.

ఈ కొత్త మార్పు ఫలితముగా దసరా పండగలకు సెప్టెంబరు 27, 28 తేదీలకు బదులుగా అక్టోబరు 25, 26 తేదీలు శలవు దినాలు, దీపావళికి అక్టోబరు 16, 17 తేదీలుగాక నవంబరు 14, 15 తేదీలు శలవు దినాలు. అయితే లోగడ శలవు దినాలుగా ప్రకటించిన సెప్టెంబరు 27, 28 అక్టోబరు 16, 17 తేదీలు యిప్పుడు ఐచ్ఛిక శలవు దినాలుగా పరిగణించబడతాయి.

....—

సహకారోద్యమం అభివృద్ధి

శ్రీ వి. టి. కృష్ణమాచారి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 1

భారత దేశపు జాతీయ సహకార సంఘం (నేషనల్ కోఆపరేటివ్ యూనియన్ ఆఫ్ ఇండియా) అధ్యక్షుడు శ్రీ వి. టి. కృష్ణమాచారి మొన్న న్యూఢిల్లీలో దేశంలో సహకారోద్యమము ప్రమాణాన్ని, నాణ్యాన్ని పెంపొందించట యొక్క ఆవశ్యకతను గురించి ఉద్ఘాటించారు. 1963 ఆగస్టు 31న జరిగే వార్షిక సర్వసభ్య సమావేశం సందర్భములో ఆ సంఘం తాలూకు కార్యవర్గ సమావేశానికి అధ్యక్షత వహిస్తూ ఆయన యీ విషయం గురించి చెప్పారు.

సహకార ఉద్యమంలో లోటుపాట్లేమిటో సహకారోద్యమ సభ్యుడు ప్రతివారికి తెలుసుననీ ఈ ఉద్యమంలో నిజాయితీ, సామర్థ్యాన్ని పెంపొందించటానికి, అశ్రద్ధ వలన కార్యకలాపాలను అక్రమంగా నడపటం వలన కలిగే నష్టాలను అరికట్టటానికి వారు తమకుతామే ఆ ఉద్యమంలో తగిన శక్తులను సృష్టించండి, సహకారసంఘాలు తమ ప్రధాన ఆదర్శాలను సాధించలేక పోతాయని శ్రీ కృష్ణమాచారి చెప్పారు.

భారత దేశపు జాతీయ సహకార సంఘపు వార్షిక నివేదికను అకౌంట్లను కార్యవర్గం చర్చించింది. ఇంగ్లండులోని కోఆపరేటివ్ హోల్‌సేల్ సొసైటీ తన శతాబ్ద్యుత్సవాల సందర్భంలో యేర్పాటు చేస్తున్న ఎగ్జిబిషన్‌లో పాల్గొనటానికి యిది నిశ్చయించింది. నవంబరు ఆఖరులో న్యూఢిల్లీలో చతుర్థ భారతీయ కోఆపరేటివ్ కాంగ్రెసును ఎన్నిక చేయబడిన నమూనా పథకాలు అమలు పరచబడిన ఏడు ప్రాంతాలలో పారిశ్రామిక సహకార సంఘాల సభ్యులకు విద్యా కార్యక్రమాన్ని యేర్పాటుచేయాలనీ దీనిలో నిశ్చయించబడింది.

ప్రకటన
సైనిక్ స్కూల్
రెసిడెన్షియల్ పబ్లిక్ స్కూల్

కాపర్తాల కుంజ్‌పుర (పంజాబ్), చితోర్‌ఘర్ (రాజస్థాన్), జాంనగర్ (గుజరాత్), సతారా మహారాష్ట్ర), కోరుకొండ (ఆం-ప్ర), వంజనగర్ (మద్రాసు), త్రివేంద్రం (కేరళ), వంగెట్ హిల్ (పశ్చిమ బెంగాల్), భువనేశ్వర్ (ఒరిస్సా), రేవ (మధ్యప్రదేశ్), బిజిపూర్ (మైసూర్), తిలైయ (బిహార్).

1964 జనవరిలో ప్రారంభించబడే సెషన్‌కు ప్రవేశ పరీక్షలు

1964 జనవరిలో ప్రారంభించబడుచున్న సెషన్‌కు సైనిక్ స్కూల్స్‌లో ప్రవేశమునకు రాబోవు ఆలిండియా ఎంట్రెన్స్ పరీక్ష 20-10-1963న జరుపబడును.

దిగువ సుదాహరించిన వయస్సుల మధ్యగల బాలురు దరఖాస్తు చేయుటకు అర్హులు. ఈ సెషన్‌లో ప్రవేశమునకు ప్రథమంగా 5, 6 తరగతులకు మరలదు అయితే 7, 8 తరగతులలో కొద్దిఖాళీలలో కూడా యీ పరీక్షద్వారా భర్తీ చేయబడును. ఇండియా అంతటా ఎన్నుకోబడిన కేంద్రాలలో యీ ప్రవేశ పరీక్ష జరుపబడును. వ్రాత పరీక్షలో యోగ్యులైన బాలురు తరువాత లేదికి, మౌఖిక పరీక్ష కొరకు హాజరుకావలెను.

2 జనవరి 1964 వరకు వుండవలసిన వయస్సు :

10 సం॥ లోపు .....5 తరగతి
11 సం॥ ,, ...6 తరగతి
12 సం॥ ,, ...7 తరగతి
13 సం॥ ,, ...8 తరగతి

పాఠ్యక్రమం : నడవడి నిర్మాణంపై ప్రత్యేక శ్రద్ధతో మంచి విద్యాబోధన, భోజన సౌకర్యము, పాఠ్యక్రమేతర కార్యక్రమాలు ఫిజికల్ శిక్షణ, ఇండియా స్కూల్ సర్టిఫికెట్ పరీక్షకు బాలుర తయారీ మరియు నేషనల్ డిఫెన్స్ అకాడమీ ఖడక్‌వడాస్‌కు ప్రవేశ పరీక్షకు యీ సైనిక్ స్కూల్స్ తరఫీదు చేయును.

పాఠశాల రుసుము : భోజన, వసతి, బోధన, పాఠ్యగ్రంథము మరియు స్టేషనరీతోసహా సంవత్సరానికి రు. 1900/- లేక 10 మాసముల కొరకు ప్రతినెల రు. 200/- ప్రాథమిక సంవత్సరమునకు బెట్ ఫిట్ ఛార్జీలు రు. 300/- తరువాత ప్రతి సంవత్సరమునకు రు. 150/- జాగ్రతకు డిపాజిట్ పైకం రు. 150/- విద్యార్థిస్కూల్ వదలి వెళ్ళేటప్పుడు వాపసు చేయబడును. ప్యాకెట్ పైకం: సంవత్సరానికి రు. 100/-

స్కాలర్ షిప్పులు : నియామకమైన సైనిక్ స్కూల్స్‌లో విద్యకొరకు రాష్ట్ర ప్రభుత్వాలచే తగినన్ని స్కాలర్ షిప్పుల పథకములు చేయబడియున్నవి. మాజీ - జె. సి. సి. మరియు ఒ. ఆర్. ఎస్. మరియు నావి మరియు ఏర్‌ఫోర్స్ పదవులలో సమాన పదవులలో పనిచేసియున్నట్టి వారి పిల్లలకు ప్రవేశ పరీక్ష ఫలితములపై కేంద్ర ప్రభుత్వ స్కాలర్ షిప్పులు కూడా గలవు.

దరఖాస్తు ఫారములు, ప్రాస్పెక్టసులు, 1963 ఆగస్టు 10 తేదీ తరువాత రు. 1/- చెల్లించి ప్రవేశం కోరదలచే సైనిక్ స్కూల్ ప్రిన్సిపాల్ నుండి పొందవచ్చును.

ఆఖరు తేది : నిర్ణీతఫారంలో దరఖాస్తులు (ప్రిన్సిపాల్ పేర) రు. 2/- క్రాస్డు పోస్టల్ ఆర్డర్ జతపరచి ప్రిన్సిపాల్‌కు 30-9-1963 వరకు అందజేయవలెను.

ప్రిన్సిపాల్స్ అడ్రసులు:

1. ప్రిన్సిపాల్ సైనిక స్కూల్ కాపర్తాల.
2. ,, ,, ,, కంజ్‌పుర (పంజాబ్)
3. ,, ,, ,, చితోర్‌గడ్ (రాజస్థాన్)
4. ,, ,, ,, జాంనగర్ (గుజరాత్)
5. ,, ,, ,, సతారా (మహారాష్ట్ర)
6. ,, ,, ,, రేవా (మధ్యప్రదేశ్)
7. ,, ,, ,, త్రివేంద్రం (కేరళ)
8. ,, ,, ,, భువనేశ్వర్ (ఒరిస్సా)
9. ,, ,, ,, కోరుకొండ (ఆంధ్రప్రదేశ్) పి. బి. నెం. 33 విజయనగం
10. ,, ,, ,, వంగెట్ హిల్ పురుల్యాజిల్లా, (పశ్చిమ బెంగాల్)
11. ,, ,, ,, అమరావతినగర్, ఉడుమల్ పేట, కోయంబత్తూర్ తా॥ (మద్రాస్)
12. ,, ,, ,, బిజ్‌పూర్ (మైసూర్)
13. ,, ,, ,, తిలైయ (బిహార్)



మీ బట్టలను చాలా బాగా ఉతుకుతుంది!
స్వస్తిక్ 777 బార్ సబ్బు
స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లిమిటెడ్ బొంబాయి

రేడియో

హైదరాబాద్-ఎ

మంగళవారంసెప్టెంబరు 3

405.4 మీ (740 కిలో సై)

ఉ॥ 6-30 సుప్రభాత్ కార్యక్రమ వివరణ, 6-45 భక్తిరంజని: (విజయవాడనుండి రిలే), 6-55 యూక్తిముక్తావళి, 7-00 తె-వా. 7-15 తమాసపు పాట: పైడిపాటి సుబ్బరామశాస్త్రి గేయం, సంగీతం; ఎం.జె. రావు పఠన: వి. వసంత, 7-20 సంగీతశిక్షణ, 7-30 సుగం సంగీత్, 7-45 రాగమంజరి: గులాం అలీఖాన్, 8-00 ఆం-వా, 9-00ప్రసార సమాప్తి.

మ॥ 11-40 ఉన్నత పాఠశాలలకు సాహిత్యములో రసవద్ఘట్టాలు: దక్షయజ్ఞం రూపకం హిందీపాఠము, 12-10 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 పనితావాణి (విజయవాడనుండి రిలే) 1-30 వాద్యగోష్ఠి: నిలయ విద్యాంసులు, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-10 ఉ-వా, 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ప్రస్తుతాంశము, 6-20 సుగంసంగీత్: 6-30 నగరవాణి: నగర శ్రోతలకు 7-00 తె-వా, 7-15 కన్నడ శ్రోతలకు, 7-45 రేడియో వార్తావాహిని 8-00 శ్రోతలు కోరినపాటలు, 8-30 ఐ. భువనేశ్వరి స్వాతితిరుణాళ్ కృతులు, 8-55 ప్రస్తుతాంశం, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 విశ్వవిద్యాలయాలకు 10-00 శ్రీధర్ వర్షేకర్: వయొలిన్, 10-30 ఆం-వా, 10-35వాతావరణ సూచన ప్రసారసమాప్తి జనగణమన.

కడప

(252. 1 మీ-1190 కిలోసై)

42.02 మీ (7140 కిలో సై)

మ॥ 12-10వేణువు: నిలయవిద్యాంసుడు, 2-00 వాతావరణ సూచన ఐ. భువనేశ్వరి: దీక్షితుల కృతులు, 2-30 ప్రసారసమాప్తి.

60.12 మీ (4990 కిలో సై)

సా॥ 6-20 గ్రామస్థుల రేడియో గోష్ఠి ప్రకటనలు, ధరలు, వాతావరణము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 సాహిత్య నందిని సాహిత్య కార్యక్రమము కథానిక రచన: వాసిరెడ్డి శీతాదేవి స్వీయకవిత ఎ. మురళీధర్, 9-15 భారత్-చైనాభూతం, 9-25 విరామ సంగీతము, 10-35 వాతావరణ సూచన. ప్రసారసమాప్తి,జనగణమన.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 ప్రసార విశేషాలు 6-40 ఆం-వా, 6-45 భక్తిరంజని 6-55 సూక్తిముక్తావళి,7-00 తె-వా, 7-15 చతురంగం కదంబ కార్యక్రమము 7-30 అబీద్ హుస్సేన్ ఖాన్: బీన్ 8-00 ఆం-వా, 8-15 దేశభక్తి గేయాలు, 8-30 ఎ.వి.ఎస్. కృష్ణారావు, 9-00 ప్రసారసమాప్తి.

మ॥ 11-30 రాష్ట్రగానము11-40 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాద్ నుండి రిలే) 12-10 భారతదేశము: చైనాభూతం రూపకం, 12-20వాద్య సంగీతం, 12-30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాదునుండి రిలే) 1-00 పనితావాణి, 1-30 లలిత సంగీతము. 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు. 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 నేటి విశేషం 6-20 గ్రామస్థుల రేడియో గోష్ఠి, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము. 7-30 సాహిత్యనందిని (హైదరాబాద్ నుండి రిలే), 7-45 రేడియో వార్తావాహిని (హైదరాబాద్ నుండి రిలే) 8-00 పాంచజన్యంరూపకం, 8-30 కల్పలత-(శ్రోతలు కోరినపాటలు), 8-55, ప్రస్తుతాంశం, 9-00 ఆం-వా, 9-15 భారత-చైనాభూతం, 9-25 లలిత సంగీతం, 9-30 విశ్వవిద్యాలయాలకు (హైదరాబాదునుండి రిలే) 10-00 వి. యల్. జానకీరామ్: వీణ పుల్లైపేరి సోమయాజులు: వయొలిన్, 10-30 ఆం-వా, 10-35 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి జనగణమన.

ఏర్ మన్ ...మెంట్

...ఫోర్స్‌లో ఏర్‌మన్ ... మెంట్ ప్రారంభించ ...కునే తేదీకి 17 నుండి ...యస్సు వుండవలెను.

విద్యాయోగ్యత: మెట్రిక్యులేషన్ లేక సమానమైన యోగ్యత. పాంకేతిక వృత్తులకు సైన్సు మరియు గణితము తప్పక చదివి యుండవలెను. గ్రూప్ 5 వృత్తులకు నాన్ - మెట్రిక్సుల పరిశీలించబడును.

శరీర దార్ఢ్యత: ఎత్తు 5' అంతకంటె యెక్కువ, చెస్టుకొలత 30" గాలి పీలిస్తే 32" వుండవలెను. బరువు 105 పౌన్లు. దృష్టి, వినుపించుట మరియు సాధారణ ఆరోగ్యము మామూలు స్థాయిలో వుండవలెను.

ఎన్నిక: రిక్రూటింగ్ ఆఫీసులో ఇవ్వబడే సముచిత పరీక్షల ప్యాసును బట్టి వుండును.

అర్హులైన అభ్యర్థులు తమ స్వంత ఖర్చులపైన ఏర్‌ఫోర్స్ రిక్రూటింగ్ ఆఫీసు, ఏర్‌ఫోర్స్ స్టేషన్ జేగంపేట వద్ద ప్రతి సోమవారం ఉ॥ 7-30 గం. దిగువ నుదాహరించిన ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావలెను.

(i) విద్యాయోగ్యత సర్టిఫికెట్ (మెట్రిక్/ఎస్. ఎస్. ఎల్. సి./ ఎస్. ఎస్. సి.)

(ii) గెజిటెడ్ ఆఫీసర్‌చే సంతకం చేయబడిన నడవటి సర్టిఫికెట్ ప్రధానోపాధ్యాయుడు లేక ప్రిన్సిపాల్‌చే గత ఆరు మాసములలోపు యివ్వబడిన సర్టిఫికెట్.

దిగువ ప్రదేశములలో అభ్యర్థుల పరీక్ష/ఇంటర్‌వ్యూల చేయబడును.

ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజి ఆఫీసు చిత్తూరు 4-9-68 ఉ॥ 10 గంటలకు; ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజి ఆఫీసు కడప 11-9-68 ఉ॥ 10 గం॥కు; ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజి ఆఫీసు గుంటూరు 18-9-68 ఉ॥ 10 గం॥లకు, ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజి ఆఫీసు కాకినాడ, 25-9-68 ఉ॥ 10 గంటలకు. అభ్యర్థులను తుదిగా పంపించే వరకు పరీక్షలకు ఇంటర్‌వ్యూ మరియు వైద్య పరీక్ష కొరకు 4, 5 రోజులవరకు సికింద్రాబాద్ జేగంపేట వద్ద వుండవలెను. భోజనం వసతికి అభ్యర్థులు తమ స్వంత ఏర్పాట్లు చేసుకోవలెను.

DA-I 677 /68

ప్రకటన

హైదరాబాద్ పెట్టు గగన్‌మహల్ గ్రామంలోని సర్వే నెంబర్లు 185, 186, 54 గల భూమికి పూర్తిగా మేమే యజమానులమని ప్రజలకు ఇందు మూలకముగా తెలుపుచున్నాము.

పై సర్వే నెంబర్లలోని మూడింట రెండువంతుల భూమిని విక్రయించు విషయమై మెస్సర్స్ అచ్చయ్య అండ్ కంపెనీ మాతో ఒప్పందమునకు దిగినారు. ఈ భూమిని ప్లాట్లుగా చేసి అమ్ముటకు మెస్సర్స్ అచ్చయ్య అండ్ కంపెనీ తప్ప మరెవరూ మా నుండి అధికారమును పొందలేదు.

మా సహవాటాదారునుండి మిగతా మూడింట ఒకవంతు భూమి కొన్నవారు ఆ భూమిని ప్లాట్లుగాచేసి అమ్మచూపుతున్నారని మెస్సర్స్ అచ్చయ్య అండ్ కంపెనీకి మేము విక్రయమునకై అప్పగించిన భూమిగుండా వెళ్ళవచ్చునని హామీ ఇస్తున్నారని తెలుస్తున్నది. ప్రజలను తప్పుత్రోవన పట్టించుటకు వారు పూర్తి ప్లానును చూపుతున్నారట. మా సహవాటాదారు నుండి మూడింట ఒకవంతు భూమికొన్నవారికి మేము ఎట్టి హామీ ఇవ్వలేదు. ఈ ప్రకటన తర్వాత గూడా వారి నుండి ఎవరైనా ప్లాట్లుకొన్నచో తప్పుడు వాగ్దానాలకు మోసపోయినచో మేము ఏ విధంగా బాధ్యులం కాము.

లోకల్ సెల్ఫ్ గవర్నమెంటు డిప్లొమా

ఆర్యా!

లోకల్ సెల్ఫ్ గవర్నమెంటు డిప్లొమా కోర్సు పేర నొకటి ఇండియాలో అనేక రాష్ట్రరాజధానులందు 1958 వ సంవత్సరమునుండియున్నది. రాష్ట్ర లోకల్ బాడీస్ అసిస్టెంట్ ఇన్స్‌పెక్టరు జనరల్ గారు, గౌరవ అర్గనైజరుగా హైదరాబాదుయందు కూడా ఈ కోర్సు యివ్వబడుచున్నది. యస్. యస్. యల్. సి. దీని కనీస యోగ్యత అయినను పట్టభద్రులు కూడా ఇందు శిక్షణ పొందుచున్నారు.

ఇందు స్థానిక సంస్థల ఉద్దేశ్యములను, లక్ష్యములను, చట్టములనుగురించిన బోధన విపులముగా జరుగును. అంతేకాక ప్రాథమిక విద్య నిర్వహణ, స్థానిక సంస్థల అకౌంట్లు, ఆడిట్లు, ఇంటి పన్నుల నిర్ణయ విధానము, ప్లానింగు, పబ్లిక్ హెల్తు, శానిటేషన్ మరియు మునిసిపల్ ఇంజనీరింగు మొదలగు అనేకఅంశములనుగూర్చి ఆంగ్లంలోనే శిక్షణ యొసంగుదురు.

స్థానిక సంస్థల పాలన మరింత కట్టుదిట్టముగా చురుకుగా జరుగుటయే ఈ కోర్సుయొక్క ముఖ్య ఉద్దేశ్యము. 1958 వ సంవత్సరమునకు పూర్వము దీనిని అడిషనల్ క్వాలిఫికేషన్‌గానే పరిగణించి నామ మాత్రపు గౌరవమునే యిచ్చుచుండిరి. పిమ్మట గవర్నమెంటువారు జాగ్రత్తగా పరిశీలించి ఈ కోర్సు పొందినవారికి ఉద్యోగాల్లో ప్రథమప్రవేశము యివ్వవలయునని ఆంధ్ర ప్రదేశ్ సర్వీసు కమీషన్ వారికి సిఫార్సు చేసినారు.

సదరు సిఫార్సుమేరకు తెలంగాణాలోని అన్ని స్థానిక సంస్థలలోను, జిల్లా పరిషత్తులలోను, ఉద్యోగాల నియామకంలో మొదటి అవకాశము కల్పించుచున్నారు. అందువలన ఈ శిక్షణ పొందిన అభ్యర్థులు గుమస్తాలుగాను, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు గాను, పంచాయతీ ఆఫీసర్లు గాను సర్వీసు చేయుచున్నారు.

ఆంధ్రప్రాంతములోని అన్ని మునిసిపాలిటీలు, జిల్లా పరిషత్తులు, ఈ శిక్షణ పొందిన అభ్యర్థుల సర్టిఫికెట్లకు విలువ యివ్వవలసి యున్నది. ఈ ప్రాంతంలో యిట్టి శిక్షణ పొందినవారు బహు అరుదు. న్యాయమునకు అట్టి వారి సేవ వినియోగించుటకు వారిని పిలిచి ఉద్యోగాలివ్వవలసి యున్నది. కానీ అదేమి సోద్యమో!

సంవత్సరాల తరబడి ఉద్యోగాన్వేషణ చేస్తున్నాను. జిల్లా పరిషత్తు సెలక్షన్ కమిటి యెదుట తమ సర్టిఫికెట్లను, గవర్నమెంటు ఉత్తర్వుతో సహా చూపించినను సెలెక్టుచేయలేదు. అంటే గవర్నమెంటు సంస్థలో యస్. యస్. యల్. సి. పాసైనవారు అదనముగా ఈశిక్షణ పొందిన నేరమునకేమో!

ఈనిరుద్యోగ ప్రాప్తి! చెప్పవచ్చిదేమంటే యిట్టివారికి ఉద్యోగములు యిప్పించుట ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమైయున్నది. తక్షణ చర్య గయికొని రాష్ట్రములోని అన్ని జిల్లా పరిషత్తులకు, మునిసిపాలిటీలకు "లోకల్ సెల్ఫ్ గవర్నమెంటు డిప్లొమా" పొందినవారికి ఉద్యోగాలలో మొదటి అవకాశము యిచ్చునట్లు ఆదేశాలనుఇచ్చి న్యాయము కలిగించాలి.

మైదుకూరు ఇట్లు,

కె. పుల్లన్న, ఎల్. ఎస్. జి. డి.

యు. ఎస్. దూర ప్రాచ్య వ్యవహారాల కార్యదర్శి జపాన్ పర్యటన వాయిదా

వాషింగ్టన్, సెప్టెం 1

దక్షిణ వియత్‌నామ్‌లో పరిస్థితులు అధ్వాన్నంగా ఉండటం కారణంగా అమెరికా దూరప్రాచ్య వ్యవహారాల అసిస్టెంట్ సెక్రెటరీ రోగర్ హిల్స్‌మాన్ తమ జపాన్ పర్యటనను వాయిదా వేసుకున్నారు.

గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరానికి	రు.	27-00
అర్ధ సంవత్సరానికి	,,	14-00
3 నెలలకు	,,	7-00
విడికాపీ	7	నయాపైసలు
ఆదివారం సంచిక	10	,,

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

చూడండి?
రాజేశ్వర్ లో - సికింద్రాబాద్
సి.కె.సి వారి
పతిగౌరవమే సతికానందం
ఆటలు: సా॥ 6-00 మరియు 9-30
—ఉదయశ్రీ విడుదల.

జపాను వరి సాగు- ఒక పరిశీలన

నేటి ప్రపంచంలో వరి దాదాపు నగరమందికి ఆహారపుపంట. ముఖ్యంగా ఆసియా ఖండంలోని ప్రజలలో 3వ వంతుకుపైగా వరి ప్రధాన ఆహారమైయున్నది. ప్రపంచపు మొత్తము వరి పంటలో 25 శాతం దక్షిణ ఆసియాలోనే ఉత్పత్తి, వాడకంకూడా జరుగుతున్నది. ఈపంట అధికంగా పండించే ఆసియా దేశాలలో ప్రథమంగా జపాన్ తర్వాత బర్మా, చైనా, ఇండియా తదితర దేశాలు వస్తవి,

ముఖ్యంగా ఈ వరి పంటలో ప్రపంచంలో జపాన్ యెంతోఅభివృద్ధిచెందిన దేశమని పేరుపొందినది. అంతే కాక మన: ఆ దేశ పద్ధతులను కూడా ప్రవేశపెట్టి ఎప్పటినుంచో పంటలను అధికంగా పండిస్తున్నాము.

జపానులో వరిసాగు

జపాన్ దేశం విస్తీర్ణంలో చిన్నదే కాక, యెక్కువగా రాతి నేలలతోను, అరణ్యప్రదేశాలతోను నిండియున్నది. ఇందువల్ల వ్యవసాయానికి పనికివచ్చే భూమి కొద్దిఅవటంవల్ల కొండ ప్రాంతాలలోకూడా సాగు చేస్తుంటారు. ఈ విధంగా జపానులో సాగుకు వచ్చే భూమి 60 లక్షల హెక్టార్లు. ఇది జపానుదేశం మొత్తం విస్తీర్ణంలో చూచుకుంటే 16 శాతం మాత్రమే!

ఏదేశంలో నయినా వ్యవసాయాభివృద్ధి ముఖ్యంగా వాతావరణం, భూసార పరిస్థితులపైనే ఆధారపడి ఉంటుంది. వాతావరణం, భూసారం విషయాలలో ఒక ప్రాంతానికి తేడా ఉన్నప్పటికి జపాను వాతావరణం కొద్దిపాటి చెమ్మతోకూడా వున్నదని చెప్పవచ్చును. జపానులో ముఖ్యమైన పంటలలో వరి మొదటిది. సాగులో వున్న భూములలో దాదాపు 40శాతం వరిసాగు క్రిందనే యున్నది.

జపానుదేశం వరిపంటలో ఇంత అభివృద్ధిచెందటానికి కారణం- ముఖ్యంగా అచ్చటి వాతావరణ పరిస్థితులే కాక, ఆర్థిక, పారిశ్రామిక, సాంకేతిక రంగాలలో అభివృద్ధి చెందటమే అని చెప్పవచ్చు అందువల్లనే ఉన్న కొద్ది భూమిలోనే జపానుదేశము ఆధునిక పద్ధతుల ద్వారా అధికఉత్పత్తిచేసి 930 లక్షల ప్రజల ఆహారసమస్యపరిష్కరించుకొనుటయేకాక ఇతరదేశాలకు కూడా ఎగుమతి చేయగలుగుతుంది.

ముఖ్యంగా వరిపంటలకుసాంద్రీయ వ్యవసాయ పద్ధతులను ఉపయోగించి ఉన్న కొద్ది భూమినుంచి ఎక్కువ దిగుబడిని తీయటానికి రసాయనిక ఎరువుల ఉపయోగించడం వలన జపాను వ్యావసాయకంగాఅభివృద్ధిచెందటానికి పెద్దకారణంఅని అందరు అంగీకరించిన విషయమే. జపానులో దాదాపు ప్రతి రైతుకూడా వ్యవసాయంమీద ఖర్చుపెట్టిన మొత్తంలో 35 శాతం ఒక్క ఎరువులకే ఉపయోగిస్తాడంటె ఆశ్చర్యపడవలసిన అవసరంలేదు. అందువల్లనే వరిపంటఉత్పత్తి రోజురోజుకి పెంచగల్గుతున్నారు.

రసాయన శాస్త్రాభివృద్ధితో పాటు జపాను రసాయన ఎరువుల ఉత్పత్తి కూడా ముందంజ వేసింది. ముఖ్యంగా నత్రజనిఎరువుల ఉత్పత్తిలో ప్రసిద్ధిచెందినది. అనేక ఎరువులను ఉపయోగించి అనుభవం పొందిన తర్వాతను, అనేక ప్రయోగాల ఫలితంగాను యూరియాఎరువు నత్రజని ఎరువులన్నిటిలో అత్యున్నతమయినదని నిరూపించిరి. నేడు జపాన్‌లో అధికంగా ఉపయోగించే ఎరువులలో యూరియా మొదటిది. యూరియా ఉపయోగించటమేకాక ఇతరదేశాలకు ఎగుమతికూడా సాగుచున్నది.

ఈ కారణాలవల్లనే ఈమధ్య ఈవరిపంట దిగుబడి ఎక్కువయింది. ఈరోజున ఒక హెక్టారుకి 4,000 కిలోగ్రాముల ఉత్పత్తి అంటే ఇతర ఆసియాదేశాలకన్న ఎక్కువచేయగల్గుతున్నది. ఇందుకు ముఖ్యంగా అచ్చట రైతు ఆధునిక పద్ధతులలో యెక్కువ సామర్థ్యం పొందియుండుటయే కాక ప్రభుత్వం అనుసరించే వ్యవసాయ విధానాలుకూడా కొంతవరకు కారణాలు.

వ్యావసాయకంగా ఇంకా వెనుకబడి, పురాతనపద్ధతులను అనుసరిస్తున్న మనం విషయాలన్ని జపాన్ నుంచి నేర్చుకొని ఆచరణలో పెట్టవలసినవి అనేకం వున్నవి.

మనదేశంలో పద్ధతి

ప్రపంచంలో వరిసాగుక్రింద వున్న భూమిలో విస్తీర్ణంలో మూడవ వంతు మనదేశంలోనే వుంది. మొత్తం మనదేశంలో 830 లక్షల ఎకరాలలో ఈ పంట పండించబడుచున్నది. దీనిఉత్పత్తి 337 లక్షలటన్నుల ధాన్యము అయితే ఈఉత్పత్తి ఇతరదేశాలతోపోల్చినూస్తే చాలా తక్కువ. మనదేశంలో సరికిసరి ఎకరాదిగుబడి 900 పౌండ్లు అయితే జపాను తదితరదేశాల్లో 2251పౌన్‌లు పైబడివుంది.

భూసారం విషయంలో దేశంలో అంతా ఒకేరీతిగా లేకపోయినప్పటికి నీటి సౌకర్యమున్న ప్రతిచోటా వరి పంట కొద్దొగొప్పో పండించబడుతున్నది. అయితే నీటిపారుదల క్రింద వున్న భూమి 35 శాతం మాత్రమే మిగిలినదంతా వర్షాధారమైనది. నీటిసౌకర్యం అన్నిటికన్న ముఖ్యమైనప్పటికి వరిపంటకు భూసారమును సరిఅయినరీతులలో యెప్పటికప్పుడు అభివృద్ధిచేయడం కూడా అవసరం. ఇందుకున్నమార్గాలలో ముఖ్యమయినది ఎరువులను ఉపయోగించటమే అయితే రైతులలో ఆధునిక పద్ధతులలో చైతన్యం కలిగినప్పుడే ఇవన్ని జరిగి దిగుబడి పెరగటానికి అవకాశాలు ఏర్పడగలవు.

దేశంలో ఇప్పటి వ్యవసాయ కేంద్రాలు కాకముందు ఈ ఎరువులు ఉపయోగించినవారు లేరనే చెప్పవచ్చు. ఆతర్వాత వ్యవసాయాభివృద్ధికయి దేశంలో జరిపిన అనేక శాస్త్రీయ ప్రయోగాలు జరుపబడిన తర్వాత కొన్ని కొత్త పద్ధతులలో కనుగొనడం జరిగింది. వీనిలో ముఖ్యమయినది రసాయనిక ఎరువుల ద్వారా పంట ఎక్కువచేయవచ్చుననే విషయం నిర్ధారణ అయింది.

జపాను వరిసాగు పద్ధతి

పైనచెప్పబడిన ప్రయోగాలు,అనుభవంవల్ల అనేకవిషయాలు తెల్సుకొనడం జరిగింది. వీటిలో భూమిని సకాలంలో, క్రమపద్ధతులలో సాగుచేయటం, మంచిరకపు విత్తనాలు ఉపయోగించటం, ఎరువులను తగు రీతులలో వాడటం మొదలయినవి. ఈపద్ధతులను అమలుజరుపడంవల్ల పంటదిగుబడి రెండునుంచి మూడురెట్లువరకు పెంచవచ్చునని కూడా నిరూపించారు. అయితే సమస్యయేమిటంటే యెంతమంది యీ పద్ధతులను అమలు చేస్తారనే ది? ఏదో కొద్దిమంది యెక్కువ భావాలు కలిగినవారు మాత్రమే ఈపద్ధతులన్ని అమలుజరుపుచున్నారు. కనుక, ఈపద్ధతులన్ని ప్రతి రైతు అమలుపరచే విధంగా చేయటం ఎంతోముఖ్యం.

ఈ పద్ధతులన్ని జపానులో ఎప్పటినుంచో అమల్లో వున్నవి. ఈ పద్ధతి ద్వారా వరిసాగు చేయటం జపాను పద్ధతి అని వాడుకలో వున్నది మనదేశంలో. ఈపద్ధతిప్రచారం మనం మన ఉత్పత్తులను సులువుగా అధికం చేయవచ్చునని యోచించి దాదాపు 7, 8 సంవత్సరాల నుంచి ఈ పద్ధతి కొరకు ప్రచారం జరుపుచున్నాం. ఈ పద్ధతిద్వారా ఎకరానికి 3804 నుంచి 6000 పౌన్‌లవరకు దిగుబడి కూడా వస్తున్నది.

జపాను వరిసాగుపద్ధతి దేశంలో మూడవవంతు దక్షిణ రాష్ట్రాలలోనే అమల్లో వున్నది. ఆంధ్రప్రదేశ్‌లో 10,08,700,మద్రాసులో 16,84,264 కేరళలో 4,61,557, మైసూరులో 4,31,932 ఎకరాల్లో ఈపద్ధతి ద్వారా వరిపంట సాగుచున్నది.

ఈపద్ధతి యింత యెక్కువగా అభివృద్ధిలోనికి తీసుకురావటానికి గల గారణాలు అందులో వున్న ఈక్రింది ప్రత్యేకతలే.

1. మేలుజాతి విత్తనాలుమాత్రమే ఉపయోగించటం.

2. ఎకరాకి 7 నుంచి 9 కిలోల చొప్పున విత్తనాలు నారు పోయటం.

3. ఆకుమడిలో రసాయనిక ప్రకృతి ఎరువులు పుష్టికరంగా పెరుగుటకు ఉపయోగించటం.

ఈ పద్ధతులవల్ల వచ్చే మంచి దిగుబడుల కారణంగానే ప్రభుత్వం ఈ పద్ధతికి మంచి ప్రోత్సాహాన్నిచ్చి ప్రణాళికలలో కూడా ప్రాముఖ్యతనిచ్చి, ఇంకా అధికంగా ఈ పద్ధతిద్వారా ఎక్కువ భూమిని వరిసాగు క్రిందికి తేవలని ఉద్దేశిస్తున్నారు.

—నాగులపల్లి భాస్కరరావు

ఆటోరిక్షా ఛార్జీలు

హైదరాబాద్, సెప్టెం 1

ఈ దిగువ ఇచ్చిన ముసాయిదా ప్రకటనను 1968 సెప్టెంబరు 25 వ తేదీనగానీ ఆ తరువాతగానీ పరిశీలించడం జరుగుతుంది. ఈ తేదీలోగా ఎవరైనా వ్యక్తులవద్ద నుండి వచ్చే ఆక్షేపణలను, సూచనలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పరిశీలిస్తుంది. ఈ ఆక్షేపణలను, సూచనలను, హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ హోం (రవాణా 1) శాఖ రెడన కార్యదర్శికి పంపించాలి,

1939 వ సంవత్సరపు మోటారు బండ్ల చట్టం (1939 సం॥ కేంద్ర చట్టం 4) 43 సెక్షనులోని (1) వ సబ్ సెక్షనుకు చెందిన (1 వ క్లాజు ననుసరించి 1961 సెప్టెంబరు 18 వ తేదీ ఆంధ్రప్రదేశ్ గెజెటు అసాధారణ సంచిక మొదటి భాగంలో ప్రచురించబడిన 1683వ జి॥ ఆర్ హోంశాఖ ప్రకటన సవరణ ననుసరించిసంక్రమిస్తున్న అధికారాలను పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ గవర్నరు రాష్ట్రములో రిజిస్టరు చేయబడి, నడపబడుతున్న ఆటోరిక్షాలకు దిగువ విధంగా ఛార్జి రేట్లను నిర్ణయించడానికి రాష్ట్ర రవాణా సంస్థను ఇందుమూలముగా ఆదేశిస్తున్నారు.

రాష్ట్రంలోని ఆటోరిక్షాలు: "ఒక మైలుకు లేక 1.61 కిలోమీటరుకు (ప్రతి ప్రయాణానికి 50నయాపైసల కనీస ఛార్జీకిలోబడి) 37నయాపైసలు. ప్రతి అయిదు నిమిషాలకు లేదా సమయంలో కొంత భాగానికి 6 నయాపైసల చొప్పున వెయిటింగ్ ఛార్జి.

వెల స్వల్పము-ఫలమధికము: వాల్స్‌వాగన్ మోటారుకారు

సుమారు పది లక్షల మందిని పోషిస్తున్న కర్మాగారం

[డాడ్], సెప్టెంబరు 1

వాల్స్ వాగన్ మోటారు కారు దేశ దేశాల్లోనూ విశేషంగా వాడబడుతూ వుంది. దీని వెల స్వల్పము; ఫలమధికము. పశ్చిమ జర్మనీలోని ఉల్ఫ్‌స్‌బర్గు నగరంలో ఈ మోటారు కార్ల కర్మాగారం వుంది. ఇంతవరకూ ఇచ్చట 70 లక్షల మోటారు కార్లు ఉత్పత్తి అయ్యాయి. సుమారు పదిలక్షల మందిని ఈ కర్మాగారం పోషిస్తున్నది.

కొద్దిరోజులక్రితం ఉల్ఫ్‌స్‌బర్గు నగరం పాడుబడినపట్టణం లాగుంది. ప్రతి సంవత్సరమూ కొంతకాలం ఆ నగరం అలాగే ఉంటుంది. ఈ నగర జనాభా యాభైమూడు మోటారు కార్ల ఉత్పత్తి ప్రసిద్ధికెక్కిన ఇచ్చ వాల్స్ వాగన్ కర్మాగారంలో పనిచేసే ఉద్యోగులు, వారి కుటుంబాలూ. ఉద్యోగుల సౌకర్యంకోసం ప్రతిసంవత్సరం అందరికీ ఒకేసారి సాంవత్సరిక సెలవు ఇవ్వటం, ఆరోజులలో కర్మాగారాన్ని మూసివేయటం జరుగుతుంది.

ఉద్యోగులు, వారితోబాటు ఒకరి ఒకరు తోడై జీవించే రొట్టెల అంగళ్ళవారు, చాకళ్ళు, మంగళ్ళు, ఇతర వృత్తులవారు అందరూ శలవులను ఇతర ప్రాంతాల్లో గడపి రావటం చేస్తారు. శలవులు పూర్తవగానే మళ్ళీ కర్మాగారపు తలుపులు తెరవటం, నగరానికి జీవం రావటం జరుగుతుంది.

ఈ నగర జనాభాలో ప్రతి నలుగురికీ ఒక మోటారు కారువుంది. ఈ జనాభాలో పాతిక శాతం ఆరేళ్ళలోపు పిల్లలు, ముసలివాళ్ళులేరు. ఉన్నవారిని వేళ్ళమీద లెక్కించవచ్చు.

పాతిక సంవత్సరాల క్రితం ఈ ప్రదేశంలో అసలు నగరమేలేదు. అదంతా ఒట్టి బీడువంటి ప్రదేశం. హిట్లరానుడు ఫోర్క్ కనుగొన్న వాల్స్ వాగన్ మోటారుకారు 1937 లో అన్ని పరీక్షలు నిలచి, యాభైవేల మైళ్ళ ప్రయాణాన్ని పూర్తిచేయటంలో, ఆ కార్లను భారీ యెత్తున ఉత్పత్తి చేయటానికి బహ్మాండమైన కర్మాగారాన్ని నిర్మించాలని నిర్ణయం జరిగింది.

ఫలితంగా బీడు, నాడుకు నాడి వంటి నగరంగా మారింది. 1938 లో కర్మాగారానికి శంకుస్థాపన జరిగి, 1939 లో నిర్మాణం పూర్తయింది. అయితే ఆ సంవత్సరమే ద్వితీయ ప్రపంచ సంగ్రామం ప్రారంభమవటంతో, వాల్స్‌న్ వాగన్ మోటారు కార్లకు బదులు మిలటరీ వాహనాల ఉత్పత్తికి ప్రాధాన్యమివ్వబడింది.

1945 లో ద్వితీయ ప్రపంచ సంగ్రామం పూర్తయ్యేసరికి ఆ కర్మాగారంలో మూడిటరెడు వంతులు నేలమట్టమైవుంది. 1948 ఏప్రిల్ మొదటి తేదీన ప్రొఫెసరు పౌన్‌జ నార్టఫ్, డైరెక్టరు జనరల్ అవటంతో కర్మాగారం పునర్నిర్మించబడింది. అతకుముందు యుద్ధంవలన నగరాన్ని విడచి వెళ్ళినవారంతా తిరిగి వచ్చారు, కర్మాగారంలో వాల్స్ వాగన్ కార్ల ఉత్పత్తి పెరిగి, స్థాయిని అందుకుంది. 1955 నాటికి పదిలక్షల కార్ల ఉత్పత్తి పూర్తయింది. ఒక్క 1963 లోనే పదిలక్షల కార్లు ఉత్పత్తి కాగలవని భావిస్తున్నారు. ఈ సంవత్సరమే కర్మాగారంలో నిర్మించబడిన 70 లక్షవ కారు తీవిగా బయటకు వెళ్లుతుంది.

ఉత్పత్తికి చెందిన వివిధ శాఖల్లోనూ అమ్మకం కొనుగోలు శాఖల్లోనూ పనిచేసేవారుగాక, 2,80,000 మంది ఈ కర్మాగారంలో పనిచేస్తున్నారు. ఉల్ఫ్‌స్‌బర్గు కర్మాగారంలోని ఉద్యోగుల కుటుంబాలతో కలిసి, ప్రపంచ వ్యాప్తమైనవాల్స్‌వాగన్ శాఖల్లో పనిచేస్తున్న వారితోసహా సుమారు పది లక్షల మందిని ఈ కర్మాగారం పోషిస్తున్నది.

ఈ కర్మాగారంలో ఉత్పత్తవుతున్న వాల్స్‌వాగన్‌లలో అరవై శాతం ప్రపంచంలోని వివిధ దేశాలకు ఎగుమతవుతున్నాయి. అమెరికా ఎక్కువగా ఈ కార్లను కొనుగోలు చేస్తున్నది. 1962లో రెండులక్షల కార్లను కొనటం జరిగింది అదేఉత్పత్తిలో పాతిక శాతం యు. యస్. ఏ. కే ఎగుమతవుతున్నాయి. అమెరికా కొనుగోలు జేస్తున్న తక్కిన కార్లతో పోలిస్తే ఇది ఎతో ఎక్కువ (రెనాల్టు ముప్పై వేలు, ప్రైస్ ఫదహారువేలు, బెంజ్ పదకొండు వేలు).

వాల్స్‌వాగన్ కారు ఇంత ప్రసిద్ధి పొందటానికి కారణమేమిటంటే "వెల స్వల్పము-ఫలమధికము" అని వెనువెంటనే అమెరికావారు జవాబిస్తారు. కారు చిన్నది, చూడముచ్చటగా వుంటుంది. హాయిగా కులాసాగా ప్రయాణం చేయవచ్చు. ఖరీదు నాల్గు నెలల జీతం. సామాన్యంగా మరమ్మతులు రావు. వచ్చినా రిపేరు చేసివ్వటానికి ఆ కార్లను విక్రయించేవారు తగు పూచీ ఇస్తారు.....

ఇదీ ఈ కార్లను గురించి అమెరికాలో విన్పించే సత్య భాషణ. అందుకే అమెరికాలో ఆఫీసుల్లో పనిచేసే సాధారణ ఉద్యోగులు వాల్స్‌వాగన్‌నే ఉపయోగిస్తున్నారు. ఖరీదెక్కువైన పెద్ద పెద్ద కార్లకు ఉపయోగించేధనవంతులు గూడా, రెండవ కారుగా ఉపయోగించుకోటానికి వాల్స్ వాగన్‌ను కొనటం జరుగుతుంది.

రోజు రోజుకు ఆర్డర్లు ఎక్కువవటంతో, ఈ కార్ల ఉత్పత్తి ఎక్కువ చేయాల్సొచ్చింది. కారణంగా ఉల్ఫ్‌స్‌బర్గులోనేగాక, పశ్చిమ జర్మనీలోని ఇతర ప్రాంతాల్లో మరి నాలుగు కర్మాగారాలను నెలకొల్పటం జరిగింది త్వరలోనే అయిదవ కర్మాగార నిర్మాణం పూర్తయి, ఉత్పత్తి ప్రారంభమవుతుంది.

శాంతి దళం వాలంటీర్లకు మగ్‌సాయ్‌సాయ్ బహుమానం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 1

అంతర్జాతీయ సద్భావన సాధక కృషి చేసే వారికిచ్చే రామోన్ మగ్‌సాయ్‌సాయ్ పతకాన్ని నేడు ఆసియాలోని అమెరికన్ శాంతి దళం వాలంటీర్లు పొందడంతో సంతోషపడ్డారు.

ఫిలిప్పీన్స్ ప్రెసిడెంటు అయిన కీర్తిశేషుడు మగ్‌సాయ్‌సాయ్ జ్ఞాపకార్థం ఈ పతకాన్ని 1958 లో ఏర్పాటు చేశారు.

"మనోవాక్కాయ కర్మణామహనీయ స్వేచ్ఛా ప్రియుడైన" మగ్‌సాయ్‌సాయ్ ఉన్నతాశయ సాధనకు కృషిచేసే అయిదు మందికి సాలీనా ఇటువంటి పతకాలు బహూకరించబడుతుటాయి.

ఇండియాలో శాంతి దళం వాలంటీర్ల డైరెక్టరు థార్లెస్ ఎస్. హూస్టన్ ఈ పతక బహుమానం వార్త వినగానే సంతోషపడ్డారు.

ఆయన అన్నదిది:

"మేము సంతోషపడడం సహజం. ఆసియాలో నోబెల్ శాంతి బహుమానంవంటి ఈ పతకం ఆసియాకు చెందనివారికి ఇవ్వడానికి ఇదే ప్రథమ పర్యాయం. అందువల్ల మావాలంటీర్లు గర్వపడుతున్నారు.

"ఇండియాలో శాంతిదళం వాలంటీర్లు 90 మంది ఉన్నారు. వచ్చే నెలలో ఇంకా 35 మంది కొత్తవారు వస్తారు. అందువల్ల మొత్తం 125 మంది అవుతారు. ఇండియాలో తమ విధులు పూర్తిచేసిన 25 మంది నిన్న అమెరికాకు బయలుదేరి వెళ్లారు".

శాంతి దళం డైరెక్టర్ ఆర్. సార్జెంట్ ష్రైవర్ మనిలావచ్చి ఈ పతకాన్ని స్వీకరించారు.

ఇంతకు ముందు మగ్‌సాయ్‌సాయ్ పతకాన్ని పొందినవారి పేరులివి:

ఇండియా మాజీ ఆర్థిక శాఖా మంత్రి, ప్రస్తుతం న్యూఢిల్లీలో అంతర్జాతీయ కేంద్ర ప్రెసిడెంటు అయిన శ్రీ సి. డి. దేశ్‌ముఖ్ ఈయనకు 1959 లో ప్రభుత్వ విధులు ఉత్తమంగా నెరవేర్చినవారికిచ్చే పతకాన్ని ఇచ్చారు. టిబెటు దలైలామా; జోస్ వాన్ క్వెజ్ అప్పిలర్ [ఫిలిప్పీన్స్]; మలయా ప్రధాని తుంకు అబ్దుల్ రహమాన్; మలయా వాసులు పాంచ్. కోయెన్సా పొక్రాసి రెడ్డా, పాలయిల్ నారాయణన్, ఇండోనీసియా వాసి మెక్తర్ లుఖ్; సింహళ వాసి టర్నీ విట్టాచి; తాయ్ లాండు వాసి నిలవన్ పింటాంగ్.

గుల్జారీలాల్ నందా ఛార్జి స్వీకారం

న్యూఢిల్లీ, సెప్టెం 1

కేంద్ర హోంమంత్రిగా శ్రీగుల్జారీలాల్ నందా నేడు శ్రీలాల్ బహదూర్ శాస్త్రి నుండి ఛార్జిపుచ్చుకున్నారు. ఛార్జిపుచ్చుకున్న వెంటనే ఆయన పెన్సలహాసంఘసభ్యులనుకలుసుకున్నారు.

డక్కా విమానాశ్రయం ఆధునికీకరణ సహాయం

ఒప్పందపై సంతకాలు ఆపబడటంపై పాక్ ఆర్థిక మంత్రి వ్యాఖ్య

రావల్పిండి, సెప్టెం 1

రాజకీయ షర్తులు లేకుండా అమెరికానుండి సహాయం లభించని పక్షంలో పాకిస్తాన్ తాను "సహాయంపొందే" విధానాన్ని సమీక్షించుకొనవలసి ఉంటుందని పాకిస్తాన్ ఆర్థికమంత్రి మహ్మద్ షొయాబ్ ఇక్కడ తెలిపారు,

చైనా-పాకిస్తాన్‌లు విమాన సర్వీస్ ఒప్పందానికి దిగడం దృష్ట్యా డక్కా విమానాశ్రయఆధునికీకరణకు యునైటెడుస్టేట్సు ఇస్తానన్న 4 8 మిలియన్ డాలర్ల ఒప్పందంపై సంతకాలు జరుగడం ఆగిపోవడాన్ని ప్రస్తావిస్తూ షొయాబ్ పై విధంగా అన్నారు.

ఈ విషయమై పాకిస్తాన్ ప్రభుత్వం యునైటెడుస్టేట్సుతో మాట్లాడుతున్నది. రాజకీయపు ముళ్ళు లేకుండా యునైటెడుస్టేట్సు సహాయమిస్తున్నదనే ఇతకాలం నుండి పాకిస్తాన్ భావిస్తున్నదని వీరు తెలిపారు.

షాబాద్ ఉన్ని పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలు

షాబాద్, సెప్టెం 1

ఆగస్టు 29న శ్రీ కె. సిద్ధప్ప అధ్యక్షులు మండల్ కాంగ్రెసు షాబాదుచే సహకార పతాకారోహణము జరిగెను. మధ్యాహ్నము 1 గంటలకు సంఘ అధ్యక్షులగు